# మనం

అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా

బుధవారం - 14 - అక్టోబర్ - 2026 : పేజీలు 8


## జిల్లా పరిషత్ ఛైర్మన్‌గా అవకాశం ఇవ్వండి



కురుగుంట బ్రహ్మయ్య

**అనంతపురం, అక్టోబర్ 13 మనం న్యూస్:**
తెలుగుదేశం పార్టీ నీ నమ్ముకుని పార్టీ కి విధేయుడిగా తాము పని చేస్తున్నామని, ఈసారి జరగ బోయేఅనంతపురంజిల్లా పరిషత్ ఛైర్మన్‌గా పోటీ చేసేందుకు తనకు అవకాశం కల్పించాలని కురుగుంట బ్రహ్మయ్య తెదేపా పార్టీ పెద్దలను కోరుతున్నారు. బోయ కులంలో విద్యావం తునిగా, సౌమ్యుడుగా ఉంటూ గతంలో టిడిపి పార్టీ తరఫున ఎంపీటీసీగా ఎంపీపీగా పని చేశానని, వైసిపి ప్రభుత్వంలో

మిగతా 2లో

## జన సైనికుడు
# మంగలి బాలన్న..!

- కూటమి పార్టీలు.. బీసీల్లో నిమ్న కులాలకు ప్రాధాన్యం ఇవ్వాలంటున్న ?ఎస్సీ, ఎస్టీ, బీసీ సంఘాల నేతలు
- తెరపైకి బీసీల్లో నిమ్న కులం వ్యక్తి అడ్వకేట్, నోటరీ మంగలి చిన్న బాలన్న
- ఎస్సీ ఎస్టీ బీసీ సంఘాల నేతలతో సత్సంబంధాలు
- అడ్వకేట్, నోటరీగా నగర ప్రజలకు సుపరిచితుడు
- ప్రజా రాజ్యం నుంచి జనేసేన వరకు పార్టీకి వీర విధేయుడుగా గుర్తింపు
- అనంతపురం మేయర్ మేయర్ టికెట్ మంగలి చిన్న బాలన్నకి ఇస్తే నిమ్న కులాలూ హర్షించే అవకాశం

**అనంతపురం అక్టోబరు 13 మనం న్యూస్ :**
అనంతపురం నగర్ మేయర్ బీసీ జనరల్ కావడంతోబీసీ వర్గాల్లోని వెనుకబడిన ఉపకు లాలకురాజకీయప్రాతి నిధ్యం కల్పించాలనే చర్చ నేపథ్యం లో అనంతపురం నగరానికి చెందిన సీనియర్ న్యాయ వాది, నోటరీ మంగలి చిన్న బాలన్నపేరుతెరపైకి వస్తోంది. కూటమి నాయకత్వం

మిగతా 2లో








**అనంతపురం( నగరపాలక సంస్థ నుండి సీనియర్ జర్నలిస్ట్ చెరుకూరి రామాంజనేయులు), అక్టోబర్ 18 మనంన్యూస్ :**
బీసీ జనరల్ రిజర్వేషన్ ఖరారుతో అనంతపురం అర్బన్ నియోజకవర్గంలోని నగరపాలక ఎన్నికల వేడి మొదలైంది. టీడీపీ అభ్యర్థి ప్రకటన పైనే వైసీపీ పూర్తి వ్యూహరచన ఆధారపడి ఉందని విశ్వసనీయ వర్గాల సమాచారం. బీసీ జనరల్ కావడంతో ఇరు పార్టీ ల్లోనూ మేయర్ స్థానానికి పోటీ చేసే ఆశావాహులైన అభ్యర్థుల సంఖ్య రోజురోజుకు పెరుగుతుంది. ఇదిలా ఉంటే.. **టికెట్ రేసులో జోరు:** ఇప్పటికే ఆయా పార్టీల అధిష్టానాలకు టీడీపీ అర్బన్ ఎమ్మెల్యే, వైసిపి జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే వారి వద్ద ఉన్న జాబితాను అధిష్టానానికి పంపినట్లు తెలిసింది అయితే టిడిపి తరఫున పోటీ చేసే వ్యక్తి అందరికీ

మిగతా 2లో

- టిడిపి అభ్యర్థిని బట్టి వైసీపీ వ్యూహరచన
- ఇరు పార్టీల్లోనూ పెరుగుతున్న ఆశావాహులు
- కాలవ అంతరంగికుడు ఆదికి టికెట్ ఫిక్స్ అయినట్లు ప్రచారం
- బీసీ -బీ, బీసీ -ఈ. మైనారిటీ వైపు వైసీపీ మొగ్గు?
- అర్బన్ డిఎస్పీ పైనే అధికార విజయ భారం?
- టిడిపి అభ్యర్థి పై రెబల్ సోషల్ మీడియా ప్రచార అస్త్రాలకు సన్నద్ధం
- గెలుపు కోసం అనంత ఆలోచనకు మళ్లీ పదును
- ఇరు పార్టీల్లోనూ విద్యావంతుడైన ఆ సౌమ్యుడు రాక కోసం జనం ఓటుతో వెయిటింగ్

# రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం



- 28 నెలల్లో 554 ట్రాన్స్‌ఫార్మర్ల పంపిణీ
- త్వరలో మరో 184 మంది రైతులకు అందజేత
- పెనుకొండలో 157 ట్రాన్స్‌ఫార్మర్లు పంపిణీ చేసిన మంత్రి సవిత

**పెనుకొండ అక్టోబర్ 13 మనం న్యూస్ :**
రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యతని స్తోందని రాష్ట్ర బీసి సంక్షేమం చేనేత, జౌళి శాఖల మంత్రి సవిత తెలిపారు . పెనుకొండలోని విద్యుత్ శాఖ కార్యాల యంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో పెనుకొండ నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన రైతులకు 157 విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను మంత్రి



పంపిణీ చేశారు. ఇప్పటికే నాలుగు విడతల్లో 554 ట్రాన్స్‌ఫార్మర్లను పంపిణీ చేశామని, మిగిలిన 184 మంది రైతులకు త్వరలోనే అందజేస్తామని వెల్లడించారు. రాజకీయాలకు అతీతంగా అర్హులైన రైతులందరికీ ట్రాన్స్ ఫార్మర్లు అందిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ.. రైతుల సంక్షేమం పట్ల కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందన్నారు. ట్రాన్స్‌ఫార్మర్ల పంపిణీకి సహకరించిన విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికి కృతజ్ఞతలు తెలిపారు. నియో జక వర్గంలో విద్యుత్ పోల్స్ ఏర్పాటు చేయ డంతో పాటు సబ్‌స్టేషన్లను కూడా ప్రారం భించామని పేర్కొన్నారు. విద్యుత్ ఛార్జీలు పెంచబోం:గత వైసీపీ ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో పదిసార్లు విద్యుత్ ఛార్జీలు పెంచారని మంత్రి విమర్శిం చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యుత్ ఛార్జీలు పెంచలేదని, భవిష్యత్తులోనూపెంచబోమని స్పష్టం చేశారు. యూనిట్‌కు 13 పైసల భారాన్ని తగ్గించామని తెలిపారు. రైతులు విద్యుత్ ఖర్చులను

మిగతా 2లో

## రిజర్వేషన్లు రోటేషనా ?
# గెలుపు గుర్రాల ప్రాతిపదికా..?

- అధికారుల ఛాయిస్ అయితే మొదటిది
- రెండో ఛాయిస్ అయితే కూటమి నేతలది
- ఉత్కంఠగా ఆశావహుల ఎదురుచూపులు




**చిలమత్తూరు, అక్టోబర్ 13, మనం న్యూస్ :**
స్థానిక సంస్థల ఎన్నికలకు అన్ని అడ్డంకులుతొలిగిపోయిఅటు ప్రభు త్వం నుంచి ఇటు రాష్ట్ర ఎన్నికల కమిషన్ నుంచి గ్రీన్ సిగ్నల్స్ రావడంతో చిలమత్తూరు మం డలంలో రిజర్వేషన్లపై ఉత్కంఠ నెల కొంది. మండల పరిధిలో ఎంపీపీ, జడ్పీటీసీ తో 15 ఎంపీటీసీలు, 11 సర్పంచ్ పదవులు ఉన్నాయి. ఈ పదవుల రిజర్వేషన్లపై

మిగతా 2లో

## జిల్లా పరిషత్ చైర్మన్ గా అవకాశం ఇవ్వండి




టిడిపి కార్యకర్తలను కాపాడుకుంటూ వారి సమస్యలు పరిష్కారానికి నిరంతరం వైసీపీ పార్టీతో గట్టిగా పోరాటం చేశానని,గత పది సంవత్సరాల నుండి జిల్లా వాల్మీకి సంఘం అధ్యక్షునిగా , అందరివాడిగా, వివాదాలకు దూరంగా, పార్టీకి మంచి చేస్తూ తెదేపా పార్టీ బలోపేతం కోసం పనిచేస్తున్న తనకు జిల్లా పరిషత్ చైర్మన్గా పోటీ చేసేందుకు అవకాశం కల్పించాలని ఆయన తెదేపా పెద్దలను కోరుతూ తన బయోడేటాను పార్టీ అధిష్టానానికి పంపినట్లు అయన తెలిపాడు.

## రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

తగ్గించుకునేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సౌర విద్యుత్ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ప్రతి ఒక్కరూ ప్రధానమంత్రి సూర్యఘర్ పథకాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా, బీసీలకు రూ.98 వేల వరకు సబ్సిడీతో సౌర విద్యుత్ సదుపాయం కల్పిస్తున్నట్లు వివరించారు. ఇళ్లపై సోలార్ ప్యానెళ్లను ఏర్పాటు చేసుకొని విద్యుత్ బిల్లుల భారాన్ని తగ్గించుకోవాలని సూచించారు.

తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించాలి:సూపర్ ఎల్నినో ప్రభావం ప్రపంచంలోని 140 దేశాలపై ఉందని మంత్రి పేర్కొన్నారు. వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులు తక్కువ పెట్టుబడితో పంటలు సాగు చేసి అధిక దిగుబడులు సాధించాలని సూచించారు. పశు గ్రాసంకోసంప్రభుత్వం అందిస్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఇజ్రాయెల్ సాంకేతికతతో కూడిన స్ప్రింక్లర్లు, డ్రిప్ ఇరిగేషన్ విధానాలను రైతులకు అందుబాటులోకి తీసుకువచ్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిదని మంత్రి పేర్కొన్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రైతులకు డ్రిప్ పరికరాలు సక్రమంగా అందలేదని విమర్శించారు. ప్రస్తుత ప్రభుత్వం రైతు సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందని, అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు ఆర్థిక సాయం అందిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఈఈలు చంద్రనాయక్, శివరాములు, ఏడీలు, ఏఈలు, కూటమి నాయకులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## కొలతల ప్రకారం పన్ను కట్టించాము

### అనంతపురం రూరల్ పంచాయతీ అధికారుల వివరణ

**అనంతపురం అక్టోబరు 13 మనంన్యూస్ :** ఒక్క భవనం.. వంద సందేహాలు, అర్జీ పై నిర్లక్ష్యం శీర్షికలతో మనం పత్రికలో వెలువడిన వరుస కథనాలకు పంచాయతీ అధికారులు స్పందించారు. హౌస్ టాక్స్ ఆన్లైన్లో ప్రభుత్వ నిబంధనల మేరకే టాక్స్ కట్టించడం జరిగిందని పంచాయతీ సెక్రటరీ తెలిపారు. కొలతల మేరకు టాక్స్ ఫిక్స్ చేసి ఆన్లైన్ చేయడమైనది దీంట్లో ఎటువంటి పొరపాటులు జరగలేదని డిప్యూటీ ఎంపీడీవో వివరణ ఇచ్చారు. నిబంధనల ప్రకారం పన్ను వసూలు చేశామని తెలిపారు.

## బత్తలపల్లిలో మహిళ ఆత్మహత్య

**బత్తలపల్లి, సెప్టెంబర్ 13 మనంన్యూస్:** తనభర్త మృతిచెందాడన్న మనోవేదనతో మహిళ లక్ష్మీదేవి(58) ఆత్మహత్య చేసుకున్న సంఘటన బత్తలపల్లిలో చోటుచేసుకుంది. మంగళవారం పోలీసుల కథనం వరకు.. మృతురాలు భర్త తాగుడుకు బానిసై మృతి చెందాడు అప్పటి నుండి మనోవేదనకు గురైన ఈమెంగి ఆత్మ హత్యాయత్నానికి పాల్పడింది స్థానికులు గమనించివెంటనే ఆ డిటి ఆసుపత్రికి తరలిం చారు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు కేసున మోదుచేసుకునిదర్యాప్తు చేస్తున్నామన్నారు.



# జన సైనికుడు మంగలి బాలన్న..!



అనంతపురం నగర మేయర్ అభ్యర్థిత్వాన్ని పరిశీలించే సమయంలో బీసీ ఉపకులాలకు ప్రాధాన్యం కల్పించాలని ఎస్సీ, ఎస్టీ, బీసీ సంఘాల నేతలు అభిప్రాయపడుతున్నారు. ఈ నేపథ్యంలో మంగలి సామాజికవర్గానికి చెందిన చిన్న బాలన్నకు అవకాశం కల్పించాలనే అంశం చర్చనీయాంశంగా మారింది.

**ప్రజారాజ్యం నుంచి జనసేన వరకు...**మంగలి చిన్న బాలన్న రాజకీయ ప్రస్థానం ప్రజారాజ్యం పార్టీ ఆవిర్భావంతో ప్రారంభమైంది. ఆ పార్టీలో జిల్లా కమిటీ సభ్యుడిగా, జిల్లా అధికార ప్రతినిధిగా, లీగల్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడిగా వివిధ బాధ్యతలు నిర్వహించినట్లు ఆయన అనుచరులు పేర్కొంటున్నారు. అనంతరం జనసేన పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీలో కొనసాగుతూ, ప్రస్తుతం జనసేన పార్లమెంటు సమన్వయ కమిటీ సభ్యుడిగా వ్యవహరిస్తున్నారు. పార్టీకి సంబంధించిన న్యాయపరమైన వ్యవహారాల్లోనూ ఆయన కీలకంగా వ్యవహరిస్తున్నారు. ప్రజారాజ్యం, జనసేన పార్టీలకు సంబంధించిన కేసులను స్వయంగా పరిశీలిస్తూ న్యాయపరమైన సేవలు అందించారని ఆయనకు సన్నిహితంగా ఉండేవారు చెబుతున్నారు.

**న్యాయవాదిగా నగర ప్రజలకు పరిచయం...**సీనియర్ న్యాయవాది, నోటరీగా మంగలి చిన్న బాలన్న అనంతపురం నగర ప్రజలకు సుపరిచితుడు. వివిధ సామాజిక సంఘాలతో సత్సంబంధాలు కలిగి ఉండటంతోపాటు, ఎస్సీ, ఎస్టీ, బీసీ సంఘాల ఐక్యవేదిక కార్యక్రమాల్లోనూ పాల్గొంటున్నారు. బీసీ సంఘర్షణ సమితి జిల్లా ఉపాధ్యక్షుడిగా పనిచేసిన ఆయన, ప్రస్తుతం ఆర్టీఐ జిల్లా అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు.

**బీసీ ఉపకులాలకు ప్రాతినిధ్యం కల్పించాలనే డిమాండ్...**రాజకీయంగా బలమైన సామాజికవర్గాలకే కాకుండా, బీసీల్లోని వెనుకబడిన ఉపకులాలకు కూడా తగిన ప్రాధాన్యం ఇవ్వాలని పలు సామాజిక సంఘాల నేతలు కోరుతున్నారు. ఈ నేపథ్యంలో మంగలి సామాజికవర్గానికి చెందిన చిన్న బాలన్నకు మేయర్ అభ్యర్థిగా అవకాశం కల్పిస్తే, ఆ వర్గానికి రాజకీయ ప్రాతినిధ్యం లభిస్తుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి తెలుగు రాష్ట్రాల్లో మంగలి సామాజికవర్గానికి చెందిన వారు రాజకీయ ప్రాతినిధ్యం పరిమితంగానే ఉందనే వాదనలు వినిపిస్తున్నాయి.

**కూటమి నాయకత్వం నిర్ణయంపై ఆసక్తి...** దీర్ఘకాలంగా పార్టీ కార్యకలాపాల్లో పాల్గొనడం, న్యాయవాదిగా సేవలు అందించడం, సామాజిక సంఘాలతో సంబంధాలు కొనసాగించడం వంటి అంశాలు మంగలి చిన్న బాలన్న పేరును మేయర్ అభ్యర్థిత్వ చర్చల్లోకి తీసుకొస్తున్నాయి. బీసీ ఉపకులాలకు రాజకీయ అవకాశాలు కల్పించాలనే డిమాండ్ నేపథ్యంలో కూటమి నాయకత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందన్నది ఆసక్తికరంగా మారింది. మంగలి చిన్న బాలన్నకు అవకాశం కల్పించే అంశంపై సంబంధిత పార్టీ నాయకత్వం అధికారికంగా స్పందించాల్సి ఉంది. సామాజిక న్యాయం, రాజకీయ ప్రాతినిధ్యం, పార్టీకి చేసిన సేవలు వంటి అంశాలకు అభ్యర్థుల ఎంపికలో ఎంత ప్రాధాన్యం లభిస్తుందన్నది వేచి చూడాలి.



# సిద్ధం...సంసిద్ధం




సౌమ్యుడు, వివాదరహితుడు పలువురు ప్రజాప్రతినిధులతో మంచి సంబ ంధాలు కలిగిన వ్యక్తిగా పరిచయమున్న ఆదినారాయణ పేరు ముందు వరుసలో వినబడుతుంది. అయితే ఈ ఆదినారాయణ కు ప్రస్తుత ఎమ్మెల్యే ఏ మేరకు మద్దతుగా ఉంటారు, ఆయనకు కావాల్సిన వ్యక్తిని మేయర్ గా చేసుకుంటాడా, అసలు ఆదినారాయణ కు మద్దతుగా ఒక మంత్రి తో పాటు ఒక ఎమ్మెల్యే, ఓ మాజీ ఎమ్మెల్యే కూడా సహకారం అందిస్తున్నారని ప్రచారం జరుగుతుంది. వీరే కాకుండా టిడిపి తరఫున కమ్మూరు నాగరాజు, సంగా తేజస్విని, సుధాకర్ యాదవ్, చాపల హరి, కెన్ పెట్రోల్ బంక్ ఫక్రుద్దీన్ తనయుడు నియాజ్, దివంగత చమన్ తనయుడు ఉమర్, దివంగత జకీవుల్లా తనయుడు అరాఫత్, గాండ్ల విశాలాక్షి, ఫిరోజ్ , వడ్డే భవానిలతోపాటు మరికొందరు మేయర్ స్థానం కోసం ఆశ పడుతున్నారని తెలిసింది.

**బీసీ -బీ, బీసీ-ఈ మైనారిటీ వైపు వైసీపీ మొగ్గ?:** గెలుపు సమీకరణాల్లో భాగంగా వైసీపీ బీసీ-బీ, బీసీ-ఈ మైనారిటీ ఓటు బ్యాంకుపై ప్రత్యేక దృష్టి పెట్టినట్టు తెలుస్తోంది. మైనారిటీ ఓట్లు స్వింగ్ ఫ్యాక్టర్ గా మారే అవకాశం ఉందని ఆ పార్టీ అంచనా వేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. వైసిపి పార్టీలోను మేయర్ స్థానం కోసం ఆశ పడుతున్న ఆశావాహుల సంఖ్య కూడా చార్తాడంతా ఉందని తెలిసింది. వారిలో ముఖ్యంగా రిటైర్డ్ జడ్జి కిష్టప్పతోపాటు చింతకుంట మధు, బీసీ రమేష్ గౌడ్, శేఖర్ బాబు, మాజీ మేయర్ రాగే పరశురామ్, మాజీ కార్పొరేటర్ కుమారమ్మ భర్త కృష్ణమూర్తి, మాజీ మేయర్ వసీమ్ తో పాటు మరికొందరి పేర్లు వినబడుతున్నాయి. అయితే పై తెలిపిన వారందరినీ కాకుండా కొత్త వారికి కూడా ఛాన్స్ ఉందని వైసిపి పార్టీలో ప్రచారం జరుగుతుంది. **అర్బన్ డీఎస్పీ పైనే అధికార విజయ భారం?:** గత ఎన్నికల్లో పోలీసు వారిని వైసిపి వారు బాగా ఉపయోగించుకుని 100% ఫలితాలు దక్కించుకున్నారనే ఆలోచనలో ప్రస్తుత టిడిపి పార్టీ ముఖ్యులు భావిస్తున్నట్లు తెలిసింది. అదే ప్రణాళిక బద్ధంగానే ఈ మారు స్థానిక ఎన్నికల్లో అర్బన్ డీఎస్పీ తమకు అనుకూలంగా ఉపయోగించుకొని 100% ఫలితాలు సాధించాలనే ఆలోచనకు కొందరు పని పెట్టారని తెలిసింది.

అయితే టిడిపి అభ్యర్థి ఎంపిక కోసం వెయిటింగ్...

**రెబల్ సోషల్ మీడియా అస్త్రాలు:** టిడిపి పార్టీ తరఫున నిలబడే అభ్యర్థి అందరి వాడా లేక కొందరి వాడా అన్నదే ఆధారంగా ఆ టీడీపీ అభ్యర్థిపై రెబల్స్ ఇప్పటికే సోషల్ మీడియా ప్రచార అస్త్రాలకు సన్నద్ధమయ్యారని తెలుస్తుంది. నిలబడే అభ్యర్థి యొక్క లోటుపాట్లు వైఫల్యాలు, పార్టీ కార్యక్రమాల్లో పాల్గొన్నట్లుగా మీన వేషాలులాంటివి వాట్సాప్‌ఫార్వార్డ్, మీమ్స్, వీడియోలతో కొత్త తరహా యుద్ధానికి రెడీ అయినట్టు సమాచారం. **జనం వెయిటింగ్ ఎవరి కోసం?:** గెలుపు కోసం అనంత ఆలోచనకు మళ్లీ పదును పెడుతున్న నేతల మధ్య, ఇరు పార్టీల్లోనూ విద్యావంతుడైన ఆ సౌమ్యుడు రాక కోసం జనం ఓటుతో వెయిటింగ్ చేస్తున్నారన్నది నగరంలో వినిపిస్తున్న మాట. ఏది ఏమైనా ఎక్కడ లేని విధంగా అనంతపురం నగరపాలక ఎన్నికలు హాట్ హాట్ గా పరువు ప్రతిష్టగా, సిద్ధం సంసిద్ధం అన్నట్లుగా మారుతున్నట్లు తెలుస్తోంది. మనం మరొక రాజకీయ నగరపాలక విశ్లేషణాత్మక కథనంతో పాఠకులం ముందుకు వస్తుందని తెలియజేస్తున్నాము.

# రిజర్వేషన్లు రోటేషనా ? గెలుపు గుర్రాల ప్రాతిపదికా..??

మండలంలో పెద్ద చర్చ నడుస్తోంది. రాష్ట్ర విభజన ముందు స్థానిక సంస్థల ఎన్నికల్లో రోటేషన్ పద్ధతి అనుసరించేవారు. దీంతో సులువుగా పలానా వర్గాలకే రిజర్వేషన్ వస్తుందని ముందుగా అంచనా వేసేవారు. అయితే రాష్ట్ర విభజన అనంతరం జరిగినమొదటి స్థానిక సంస్థల ఎన్నికల్లో మళ్ళీ మొదటి నుంచి రోటేషన్ మొదలు పెట్టడంతో ఈ సారి ఎన్నికల రిజర్వేషన్లు ఆసక్తిగా మారాయి. మండల పరిధిలో గత రెండు సార్లు జరిగిన స్థానిక సంస్థల రిజర్వేషన్లలో పెద్దగా వ్యత్యాసం లేకుండా 2014 అమలు చేసిన రిజర్వేషన్లనే 2021లో కూడా అమలు చేశారు. జడ్పీటీసీతో పాటు ఒకటీరెండు మార్పులతో సర్పంచ్, ఎంపీటీసీ రిజర్వేషన్లు అమలు చేశారు. 2021 ఎన్నికల రిజర్వేషన్లు జనాభా ప్రాతపదికగా చేశామని అప్పట్లో అధికారులు సమర్థించుకున్నారు. అయితే అప్పటి అధికార పార్టీ నేతలు తమకు అను కూలంగా అధికారులపై ఒత్తిడి తెచ్చి అలా మార్చుకున్నారనే విమర్శలు ఉన్నాయి. అందుకే ప్రస్తుత ఎన్నికల రిజర్వేషన్లు కూడా ఉత్కంఠగా, ఆసక్తిగా మారాయి. అధికారులు రోటేషన్ పద్ధతిని పాటిస్తారా? లేదంటే అధికార పార్టీ నాయకుల ఒత్తిళ్లకు లొంగి, వారి గెలుపు గుర్రాల కోసం "రొటీన్" పద్ధతిని పాటిస్తారా? అనేది ప్రశ్నార్థకంగా మారింది. మండలంలోని అధికార పార్టీ ముఖ్య నేతలందరూ తమ తమ పంచాయతీలో తమకు కావాల్సిన పదవుల కోసం రిజర్వేషన్ తెచ్చుకునే విధంగా పావులు కదుపుతున్నట్లు చర్చ నడుస్తోంది. ముఖ్యంగా ఎంపీపీ, జడ్పీటీసీ, పెద్ద పంచాయతీలైన చిలమత్తూరు, కోడూరు సర్పంచ్ పదవుల రిజర్వేషన్లపై ఉత్కంఠ నెలకొంది. ఎంపీపీ పదవి ఇప్పటికే రెండుసార్లు వరుసగా జనరల్ కావడంతో ఈ సారి బీసీ వర్గాలకు అవకాశం దక్కే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వం మరియు పార్టీ పరంగా కూడా బీసీలకు పెద్ద పీట వేస్తామని హామీ ఇస్తున్న తరుణంలో ఎంపీపీ పదవి రిజర్వేషన్ పై ఉత్కంఠ నెలకొంది. మరోవైపు ఇప్పటివరకు జడ్పీటీసీ పదవి ఎస్సీ, ఎస్టీ వర్గాలకు దక్కలేదు.మండలంలో ఎస్సీ వర్గాలు ప్రభావితంగా ఉన్నప్పటికీ, ఈ సారి జడ్పీటీసీ రిజర్వేషన్ ఇతర మండలాల్లో ఆ వర్గాల జనాభా ప్రాతిపదిక మీద ఆధారపడి ఉంది. ఏదిఏమైనా గత ఎన్నికల్లో తీసుకున్న జనాభా ప్రాతిపదిక సూత్రం ఈ సారి అమలు చేస్తారా? లేదంటే రోటేషన్ పద్ధతిని అమలు చేస్తారా? లేదంటే అధికార పార్టీ నేతలు ఈజీగా గెలిచే విధంగా రిజర్వేషన్లు తయారు చేస్తారా ? అనేది ఉత్కంఠగా మారింది. ఒకటి రెండు రోజుల్లో ఉత్కంఠకు తెర పడనుంది.

# గాండ్లపెంట పీహెచ్‌సీలో ఆకస్మిక తనిఖీలు



**ఆశా కార్యకర్తల సమావేశాన్ని పరిశీలించిన జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ సునీల్**

**మాతా శిశు సంరక్షణ, వ్యాధి నిరోధక టీకాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచన**

**గాండ్లపెంట, అక్టోబర్ 13 మనంన్యూస్ :** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం శ్రీ సత్యసాయి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయానికి చెందిన ఎన్‌సీడీ, సీడీ, ఆర్‌బీఎస్‌కే ప్రోగ్రాం అధికారి డాక్టర్ సునీల్ పీహెచ్‌సీని సందర్శిం చారు.వైద్యాధికారులు డాక్టర్ మహేశ్వర మారుతి, డాక్టర్ బాబా ఫక్రుద్దీన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆశా కార్యకర్తల సమావేశాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్‌సీడీ, సీడీ, ఆర్‌బీఎస్‌కే కార్యక్రమాల అమలు తీరును అడిగి తెలుసుకుని, వైద్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం డీపీహెచ్‌ఎన్‌వో వీరమ్మ మాతా శిశు సంరక్షణ కార్యక్రమాలపై ఆరా తీసి, గర్భిణులు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్య పరిరక్షణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. సామాజిక ఆరోగ్య అధికారి వన్నప్ప వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని సమీక్షించి, టీకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సం దర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణలో ఆశా కార్యకర్తలు కీలక పాత్ర పోషించాలని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటించాలని, పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చని వివరించారు. ఆరోగ్యకరమైన జీవన విధానంపై గ్రామీణ ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య అధికారి నగేష్, డిప్యూటీ హెచ్‌ఈవో విజయ్ కుమార్, సూపర్‌వైజర్లు ఉపేంద్రరెడ్డి, గోపి, విజ యకుమారి,ఎంఎల్‌హెచ్‌పీలు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటడమే కాదు.. బతికించుకోవడమే ముఖ్యం



- కాటారుపల్లి క్రాస్‌లో మొక్కల సంరక్షణపై రైతులకు అవగాహన
- నీటి లభ్యతకు అనుగుణంగా ఆరుతడి పంటలు సాగు చేయాలి
- వ్యవసాయ అధికారి శ్రీహరి నాయక్, అటవీ రేంజ్ అధికారి ప్రవీణ్ కుమార్

**కాటారుపల్లి క్రాస్, అక్టోబర్ 13 (మనంన్యూస్):** నాటిన ప్రతి మొక్కను సంరక్షించి పచ్చదనాన్ని పెంపొందించేందుకు రైతులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, కాటారుపల్లి క్రాస్‌లో ముదిగుబ్బ బుక్కపట్నం గాండ్లపెంట తనకల్లు కదిరి మండలాల రైతులకు మొక్కల సంరక్షణ, నీటి యాజమాన్యం, ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కార్యక్రమాన్ని రెడ్స్ సంస్థ డైరెక్టర్ భానుజ నిర్వహించారు. ఈ సందర్భంగా కదిరి వ్యవసాయ అధికారి శ్రీహరి నాయక్ మాట్లాడుతూ, ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయాన్ని అలవర్చుకోవాలని, సాగు చేస్తున్న పంటలను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని సూచించారు. వర్షపాతం తక్కువగా ఉన్న నేపథ్యంలో నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. రెడ్స్ సంస్థ డైరెక్టర్ భానుజ మాట్లాడుతూ, మొక్కలు నాటడంతోనే బాధ్యత ముగిసిపోదని, వాటిని బతికించుకోవడమే ప్రధాన లక్ష్యమని అన్నారు. సకాలంలో నీరు అందించడం, పశువుల నుంచి రక్షించడం, మొక్కల ఎదుగు దలను పర్యవేక్షించడం ద్వారా వాటి మనుగడ శాతాన్ని పెంచుకోవచ్చని తెలిపారు. మొక్కలను సక్రమంగా సంరక్షించే రైతులకు అవసరమైన జీవ ఎరువులు, ప్రకృతి వ్యవసాయానికి సంబంధించిన బయో ఇన్‌పుట్స్‌ను అందిస్తామని చెప్పారు. అటవీ రేంజ్ అధికారి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, మొక్కల చుట్టూ కలుపు తొలగించడం, మల్చింగ్ ద్వారా తేమను నిల్వ చేయడం, ఎండిపోయిన మొక్కల స్థానంలో కొత్త మొక్కలు నాటడం వంటి చర్యలు చేపట్టాలని సూచించారు. సే ట్రీ సంస్థ ప్రతినిధి అరుణ్‌కుమార్ మాట్లాడుతూ, రైతులకు అందజేసిన ప్రతి మొక్కను బతికించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెడ్స్ సంస్థ డైరెక్టర్ భానుజ, కదిరి వ్యవసాయ అధికారి శ్రీహరి నాయక్, అటవీ రేంజ్ అధికారి ప్రవీణ్ కుమార్, సేవ్‌ట్రీసంస్థప్రతినిధులుఅరుణ్‌కుమార్, శివకుమార్, రైతులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# రూ.5.50 కోట్లతో అంబేడ్కర్ భవనం.. డిజిటల్ లైబ్రరీ



- పార్టీల కంటే వ్యక్తులే ముఖ్యం
- అందరం కలిస్తేనే అభివృద్ధి
- ఎన్నికల కోసం కాదు.. ప్రజలకు సేవ చేయడమే లక్ష్యం
- అంబేడ్కర్ భవన నమూనాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే అమిలినేని
- మహిళలకు చీరల పంపిణీ

**కళ్యాణదుర్గం అక్టోబర్ 13 మనంన్యూస్ :** మీలో ఒకడిగా ఉంటూ, మీకు తోడుగా నిలిచి, అండగా ఉంటూ సేవ చేసే భాగ్యం కలగడం ఎంతో సంతోషంగా ఉందని కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు అన్నారు. పార్టీల కంటే వ్యక్తులే ముఖ్యమని, అందరూ కలిసికట్టుగా ముందుకు వచ్చినప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఎన్నికల కోసమో, ఎన్నికల్లో లబ్ధి పొందేందుకో కార్యక్రమాలు నిర్వ హించడం లేదని, ప్రజలకు శాశ్వత ప్రయోజనం చేకూర్చడమే తన లక్ష్యమని స్పష్టం చేశారు. కళ్యాణ దుర్గం ప్రజావేదికలో మంగళవారం 4వ డైమెన్షన్ బాంబే ఆర్కిటెక్చర్ సంస్థ రూపొందించిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ భవనం నమూనాను ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు వర్చువల్ విధానంలో ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి దళిత, గిరిజన సోదరులు, సోదరీమణులు, తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

**రూ.5.50 కోట్లతో ప్రతిష్ఠాత్మక నిర్మాణం..**

.నియోజకవర్గంలో అత్యధిక జనాభా కలిగిన వర్గాల్లో దళిత, గిరిజన సోదరులు ముఖ్యమైన భాగమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయాలకు అనుగుణంగా, భవిష్యత్ తరాలకు ఉపయోగ పడేలా అంబేడ్కర్ భవనాన్ని నిర్మించాలనే ఉద్దేశం తో ఏప్రిల్ 14న భూమిపూజ నిర్వహించినట్లు తెలిపారు. ప్రభుత్వం రూపొందించిన నమూనాకే పరిమితం కాకుండా, భవనం సుదీర్ఘకాలం ప్రజలకు ఉపయోగపడేలా ప్రత్యేకంగా 4వ డైమెన్షన్ బాంబే ఆర్కిటెక్చర్ సంస్థతో నమూనాలు రూపొందించినట్లు వివరించారు. ఈ భవనంలో కింది అంతస్తులో ఫంక్షన్ హాల్‌తో పాటు రెండు గదులు, మొదటి అంతస్తులో భోజనశాల, అతిథి గదులు, రెండో అంతస్తులో పూర్తిస్థాయి డిజిటల్ లైబ్రరీ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు.

ఈ నిర్మాణానికి సుమారు రూ.5.50 కోట్లకు పైగా వ్యయం అవుతుందని అంచనా వేసినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ ద్వారా దాదాపు రూ.3 కోట్ల నిధులు సమకూర్చేందుకు హామీ లభిం చిందని, మిగిలిన మొత్తాన్ని దాతల సహకారంతో సమకూర్చి నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని చెప్పారు.

**ఉన్నత విద్యతోనే సమాజానికి గుర్తింపు....** ఇతర రాష్ట్రాల్లో దళితులు ఉన్నత విద్యను అభ్యసించి ఐఏఎస్, ఐపీఎస్ అధికారులతో పాటు రాజకీయ, ఇతర రంగాల్లోనూ ఉన్నత స్థానాలకు చేరు




కుంటున్నారని ఎమ్మెల్యే అన్నారు. అదే స్ఫూర్తితో మన ప్రాంతంలోని దళిత, గిరిజన యువత కూడా ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. విద్య, ఉపాధి, సామాజిక అభివృద్ధి రంగాల్లో ము ందుకు సాగడం ద్వారా సమాజంలో గౌరవప్రద మైన స్థానాన్ని సంపాదించుకోవాలని సూచించారు. యువతకు నాణ్యమైన విద్య అందించడంలో డిజిటల్ లైబ్రరీ కీలకపాత్ర పోషిస్తుందనిఆశాభావంవ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మహిళలకు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు చీరలను పంపిణీ చేశారు. కార్యక్ర మంలో దళిత, గిరిజన నాయకులు, మహిళలు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పైపు లీకేజీతో తాగునీరు వృథాలి

**లీకేజీని అరికట్టాలని స్థానికుల విజ్ఞప్తి**



**గుడిబండ, అక్టోబర్ 13 మనం న్యూస్::** గుడిబండ మండల పరిధిలోని కరికెర గ్రామం సమీపంలో బోరుబావి వద్ద పైపుల లీకేజీ కారణంగా తాగు నీరు వృథాగా పోతోంది. ప్రజలకు ఉపయోగపడాల్సిన విలువైన తాగునీరు ఇలా వృథా అవుతుండటంపై స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు తాగునీటి అవసరాలు తీర్చేందుకు ప్రజలు ఇబ్బందులు పడుతుండగా, మరో వైపు పైపుల లీకేజీ కారణంగా నీరు వృథాగా పోవడం ఆందోళన కలిగి స్తోంది. సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి లీకేజీని పరిశీలించి, అవ సరమైన మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. విలువైన తాగు నీటిని వృథా కాకుండా కాపాడేందుకు అధికారులు వెంటనే చర్యలు తీసుకొని, పైపు లీకేజీ సమస్యను పరిష్కరించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# కోట తెదేపా నాయకులు ఎమ్మెల్యే అమిలినేనికి సన్మానం



**కళ్యాణదుర్గం అక్టోబర్ 13 మనంన్యూస్ :** 18 వ వార్డ్ ఇంచార్జ్ ఎస్ రామన్న ఆధ్వర్యంలో మున్సిపాలిటీ పరిధిలోని కోటవీధిలో గల జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యా కమిటీ చైర్మన్గా ఏకగ్రీవంగా ఎన్నికైన కొడిగి రాము ఆదర్శ పాఠశాల ఏకగ్రీవంగా ఎన్నికైన ఎం తిమ్మరాజు మరియు 18 వార్డ్ టీడీపి నాయకులు కార్యకర్తలు స్థానిక ప్రజావేదికలో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబుకి సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపి సీనియర్ నాయకులు ఆకుల రెహమాన్ ట్రాక్టర్ గోపాలప్ప స్టోర్ డీలర్ రామాంజనేయులు రమణ బోయ మారుతి సంజీవరెడ్డి పాల్గొన్నారు.

# వైసీపీ నాయకుడు వెంకటరమణను పరామర్శించిన బొమ్మ శ్రీరాంరెడ్డి

**శింగనమల అక్టోబర్ 13 మనంన్యూస్ :** సింగనమలమండల పరిధిలోని నాగులగుడ్డం గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి నాయకుడు, మండల పబ్లిక్ వింగ్ ప్రెసిడెంట్ దాసరి వెంకట రమణ నిన్నటి రోజున రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడడం జరిగింది. అలాగే ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయంవిధేయతమే...ఆసుపత్రిలో చికిత్సపొందుతున్న దాసరి వెంకటరమణ రాష్ట్ర రైతు విభాగ జనరల్ సెక్రటరీ బొమ్మన శ్రీరాం రెడ్డి అనంతపురం కావేరి ఆసుపత్రికి వెళ్లి ఆయన పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని వివరా లను వైద్యులతో అందిస్తున్న చికిత్స వివరాలను అడిగి తెలుసుకున్నారు,అలాగే ఆయన కుటుంబ సభ్యులకు ధైర్యం గా ఉండాలని చెప్పారు, ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన వెంట నియోజకవర్గ యూత్ కన్వీనర్ దిద్దుకుంట భాస్కర్ రెడ్డి, మండల మైనార్టీ అధ్యక్షులు అబ్దుల్, గ్రామ కమిటీ అధ్యక్షులు బెస్త గోపాల్, మాజీ డీలర్ సంఘం ప్రెసిడెంట్ మల్లికార్జు రెడ్డి, కొప్పెర్ల నాగబడదన్ రెడ్డి, సింగనమల రాజు,జక్కల భాస్కర్, ఏం వీరాం జనేయులు,అబ్దుల్ రహమాన్, ఆలీభాష,శరత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## నాణ్యమైన రీ సర్వేను వేగవంతం చేయండి

### - హలుకూరులో రీ సర్వేను పరిశీలించిన జిల్లా జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్



**అమరాపురం, అక్టోబర్ 13,మనంన్యూస్:** ప్రభుత్వం ఎంతగానో చేపట్టిన రీ సర్వే కార్యక్రమం ద్వారా నాణ్యమైన సేవలు అందిస్తూ రీ సర్వేను వేగవంతం చేయాల్సిందిగా శ్రీ సత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ తెలిపారు. అమరాపురం మండలంలో జరుగుతున్న రీ సర్వేలో భాగంగా మంగళవారం జెసితో పాటు, మడకశిర ఆర్ డి ఓ శ్రీమతి నాగ ప్రసన్నలక్ష్మీ, స్థానిక తహసీల్దార్ బి. హనుమంతు లు కలసి హలుకూరు రెవెన్యూ గ్రామంలో సర్వే నంబర్ 30 రీ సర్వేను వారు తనిఖీ చేసారు. ఏ సందర్భంగా జెసి మాట్లాడుతూ మండలంలో చేపట్టిన రీ సర్వే కార్యక్రమాన్ని వేగవంతశీ చేసి అర్హులైన రైతులందరికి కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాల్సిందిగా అయన స్థానిక రెవెన్యూ అధికారులు, సర్వే అధికారులు సిబందికి జేసీ పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ పుట్టరాజు, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ విన్సెంట్ ఫాల్, హలుకూరు గ్రామ రెవెన్యూ అధికారి అమ్మాజమ్మ, ఐఓఎస్, డిఐ ఓఎస్, రెవెన్యూ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.



# భక్తులకు నీడనిచ్చే దాతృత్వం



- మారెమ్మ ఆలయ రేకుల షెడ్డు నిర్మాణానికి రూ.1,10,116 విరాళం..ఈశ్వరప్ప, రత్నమ్మ దంపతుల ఉదారత
- దాతలకు డాక్టర్ బి. దేవిరాజుస్వామి ప్రత్యేక కృతజ్ఞతలు

**గోరంట్ల అక్టోబర్ 13 మనంన్యూస్ :** భక్తి అంటే కేవలం దైవదర్శనం మాత్రమే కాదు.. తోటి భక్తుల ఇబ్బందులను గుర్తించి వారికి సౌకర్యాలు కల్పించడం కూడా సేవే. ఈ స్ఫూర్తితో గోరంట్ల పంచాయతీ పరిధిలోని గుమ్మయ్యగారి పల్లిలోని శ్రీ మారెమ్మ దేవి ఆలయ అభివృద్ధికి గ్రామానికి చెందిన కురుబ ఈశ్వరప్ప, కురుబ రత్నమ్మ దంపతులు ఉదారంగా ముందుకొచ్చారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎండ నుంచి ఉపశమనం కల్పించేందుకు రేకుల షెడ్డు నిర్మాణం కోసం రూ. 1,10,116 విరాళంగా అందజేసి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. ఆలయానికి నిత్యం వచ్చే భక్తులు ఎండ తీవ్రతతో ఇబ్బందులు పడకూడదనే సదుద్దేశంతో దంపతులు అందించిన ఈ విరాళంపై పలువురు హర్షం వ్యక్తం చేశారు. దైవ సేవతో పాటు భక్తుల సౌకర్యానికి ప్రాధాన్యమిస్తూ వారు ముందుకు రావడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా శ్రీ మారెమ్మ దేవి ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ బి. దేవిరాజు స్వామి మాట్లాడుతూ, ఆలయ అభివృద్ధి కోసం, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు సహృదయంతో విరాళం అందించిన ఈశ్వరప్ప, రత్నమ్మ దంపతులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. భక్తుల అవసరాలను గుర్తించి స్వచ్ఛందంగా సహకరించడం ఎంతో సంతోషకరమని, ఇలాంటి దాతల తోడ్పాటు ఆలయ అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని అన్నారు. ఆలయ సేవకు, భక్తుల సంక్షేమానికి సహకరించే దాతల సేవలను ఎప్పటికీ మరువలేమని పేర్కొన్నారు. అనంతరం శ్రీ మారెమ్మ దేవి ట్రస్ట్ తరపున డాక్టర్ బి. దేవిరాజు స్వామి, ఆలయ కమిటీ సభ్యులు పుటక శంకర, ప్రతాప్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి దాతలైన ఈశ్వరప్ప, రత్నమ్మ దంపతులను శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు

## రీ సర్వేను పగడ్బందీగా నిర్వహించండి

### జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ

**గుడిబండ అక్టోబర్ 13. మనం న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రీ సర్వే కార్యక్రమాన్ని మండలంలోని రెవెన్యూ అధికారులు సిబ్బంది పగడ్బందీగా నిర్వహించాలని. తద్వారా రైతులకు సంబంధించిన అనేక భూ సమస్యలు పరిష్కారం అయ్యేందుకు అవకాశం ఉంటుందని .ఈ దిశగా మండల తహసిల్దార్ ఉపదహసిల్దార్ సిబ్బందితో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకొని పనిచేయాలని జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ పేర్కొన్నారు. రైతుల భూములకుసంబంధించిన రి సర్వే కార్యక్రమం అత్యంత ప్రాముఖ్యత కలిగిన అంశమని ఈ విషయంలో అధికారులందరూ సమన్వయంతో పనిచేసి రీ సర్వే కార్యక్రమాన్ని పగడ్బందీగా నిర్వహించాలని ఆయన తెలిపారు. ఈ విషయంలో అధికారులు సిబ్బంది ఎటువంటి పొరపాట్లకు



తావులేకుండాఅత్యంత పారదర్శకంగా పనిచేసిరైతులకు న్యాయం చేయాలని ఆయన ఈ సందర్భంగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కళ్యాణ్‌చక్రవర్తి. రీసర్వేఉపతహసిల్దార్ రాంభూపాల్ రెడ్డి. ఆర్ ఐ. రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## దుర్గం వార్డుల వారిగా రిజర్వేషన్‌లు



**కళ్యాణదుర్గం అక్టోబర్ 13 మనంన్యూస్ :** మున్సిపాలిటీవార్డుల రిజర్వేషన్ల వివరాలు విడుదల తో రాజకీయ వర్గాల్లో మొదలైన సందడి ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ పరిపాలన విభాగం పురపాలక సంఘాల ఎన్నికలకు సంబంధించి వార్డుల కేటగిరీల రిజర్వేషన్ వివరాలను అధికారికంగా విడుదల చేసింది. అందులో భాగంగానే కళ్యాణదుర్గం మున్సిపాలిటీలో మొత్తం 32 వార్డులు ఉండగా, తాజా నివేదిక ప్రకారం వివిధ వర్గాలకు స్థానాలను ఖరారు చేశారు. వార్డుల రిజర్వేషన్ల పూర్తి వివరాలు: మొత్తం వార్డులు: 32 ఎస్టీ: మొత్తం 1 స్థానం (జనరల్: 1, మహిళ: 0) ఎస్సీ : మొత్తం 3 స్థానాలు (జనరల్: 2, మహిళ: 1) బీసీ : మొత్తం 12 స్థానాలు (జనరల్: 6, మహిళ: 6) మహిళ (జనరల్): 9 స్థానాలు అన్‌రిజర్వ్‌డ్ (ఓపెన్ కేటగిరీ): 7 స్థానాలు మున్సిపాలిటీ పరిధిలోని 32 వార్డులలో బీసీ వర్గానికి అత్యధికంగా 12 వార్డులు కేటాయించగా, మహిళలకు (ఎస్సీ, బీసీ, జనరల్ కలిపి) పెద్దపీట వేశారు. రిజర్వేషన్ల గణాంకాలు వెలు వడటంతో స్థానిక రాజకీయ పార్టీలలో సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. ఏయే వార్డు ఏ కేటగిరీకి నిర్దిష్టంగా ఖరారవుతుందనే అంశంపై ఆశావహులు, స్థానిక నేతలు దృష్టి సారించారు.

# గత పాలకుల నిర్లక్ష్యానికి సాక్ష్యం ఈ కల్వర్ట్..



- గ్రామీణ రహదారులకు కూటమి ప్రభుత్వంలోనే మోక్షం..ఎమ్మెల్యే అమిలినేని
- అడిగిన వెంటనే ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి రోడ్డు మంజూరు
- జల్లిపల్లి నుంచి మేళ్లకుంట వరకు 75 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు, కల్వర్టు నిర్మాణానికి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే అమిలినేని

**కళ్యాణదుర్గం అక్టోబర్ 13 మనంన్యూస్ :** గత వైసీపీ ప్రభుత్వంలో గ్రామాలకు వెళ్లే కల్వర్ట్ లు తెగిపోయిన వాటిని పట్టించుకోలేదని 10 గ్రామాలకు కనెక్టివిటీ కలిగిన జల్లిపల్లి గ్రామం నుంచి మేళ్లకుంట గ్రామానికి మధ్య ఉన్న కల్వర్ట్ ను పట్టించుకోకపోగా అనేకమంది ప్రజలు ఇబ్బందులు పడుతున్న అవేమి పట్టనట్లు వ్యవహరించారని గ్రామస్థులు విన్నపం మేరకు కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ని, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ ని అడిగిన వెంటనే 75 లక్షల రూపాయలు మంజూరు చేసారని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు. మంగళవారం అనంతపురం జిల్లా కంబదూరు మండలం జల్లిపల్లి గ్రామం నుంచి మేళ్లకుంట గ్రామం వరకు వీబీ జీ రామ్ జీ కింద సీసీ రోడ్డు, కల్వర్టు నిర్మాణం కోసం 75 లక్షల రూపాయలతో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు స్థానికనాయకులతో కలసి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఒక్క గ్రామానికి కూడా రోడ్డుకూడా వేయకుండా నిర్లక్ష్యంగా పాలన



సాగించారని, వర్షాలకు తెగిపోయిన కల్వర్టులు కూడా నిర్మించలేదని ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్న అవేమి పట్టించుకోలేదని కానీ కూటమి ప్రభుత్వంలో అది ప్రత్యేకంగా కళ్యాణదుర్గం ప్రాంతానికి అడిగిన వెంటనే ఏమాత్రం ఆలస్యం చేయకుండారోడ్లుమంజూరు చేస్తున్నారని అన్నారు.

## జాయింట్ కలెక్టర్ గారు మా గోడను వినండి

**గుడిబండ అక్టోబర్ 12 మనంన్యూస్ :** జాయింట్ కలెక్టర్ గారు మా గోడు వినండి మా డిమాండ్స్‌ను పరిష్కరించే విధంగా ప్రభుత్వానికి నివేదికలు పంపండి అంటూ గుడిబండ తాసిల్దార్ కార్యాలయం ముందు 28 రోజులుగా సహాయ నిరాకరణ ఉద్యమం చేస్తున్న వీఆర్ఏలు మంగళవారం వినతి పత్రాన్ని జాయింట్ కలెక్టర్ మోర్య భరద్వాజ్ కు అందజేశారు. గౌరవ వేతనం మాకు వద్దని పేస్కేలు స్కీమును ప్రవేశపెట్టాలన్నారు. తెలంగాణ పద్ధతిలో పేస్కేలును అమలు చేయాలని, నామినీలను వీఆర్ఏలుగా గుర్తించాలని, అర్హులైన వారికి వెంటనే ప్రమోషన్ కల్పించాలని, కారుణ్య నియామకాలు చేపట్టాలనివినతిపత్రంలోవీఆర్ఏలు జాయింట్ కలెక్టర్కు విన్నవించుకున్నారు.



## కూడేరులో పేకాట రాయుళ్ల గుండెల్లో రైళ్లు: సీఐ రాజు ఉక్కుపాదం

**కూడేరు, అక్టోబర్ 13 (మనంన్యూస్):** కూడేరు పరిసర ప్రాంతాల్లో జోరుగా సాగుతున్న పేకాట స్థావరాలపై స్థానిక సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ) రాజు తనదూకుడుపెంచారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటివారైనా సరే వదిలిపెట్టేది లేదంటూ పేకాట రాయుళ్లపై ఆయన ఉక్కుపాదం మోపుతున్నారు. సీఐ రాజు కఠినమైన చర్యలతో మండలంలోని జూదరుల గుండెల్లో వణుకు పుడుతోంది. రహస్య సమాచారంతో రంగంలోకి దిగిన సీఐ రాజు, తన సిబ్బందితో కలిసి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో, తోటల్లో రహస్యంగా సాగుతున్న పేకాట క్లబ్‌లపై మెరుపు దాడులు నిర్వహిస్తూ జూదరుల ఆట కట్టిస్తున్నారు. నిందితులను అదుపులోకి తీసుకోవడమే కాకుండా, వారి వద్ద నుండి భారీగా నగదును స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేస్తున్నారు. తప్పించుకుంటే ఊరుకోం – సీఐ రాజు హెచ్చరిక: ఈ సందర్భంగా సీఐ రాజు మాట్లాడుతూ.. కూడేరు సర్కిల్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకుపాల్పడితే కఠినచర్యలుతప్పవనిస్పష్టం చేశారు. పేకాట వల్ల ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని,ఇటువంటి జూదాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని హెచ్చరించారు. నిరంతరం దాడులుకొనసాగుతాయని,ఎవరైనాపేకాట ఆడుతూ లేదా స్థావరాలు నిర్వహిస్తూ పట్టుబడితే జైలు శిక్ష తప్పదని తేల్చి చెప్పారు.సీఐ రాజు తీసుకుంటున్న ఈ సునామీ లాంటి నిర్ణ యాలతో కూడేరు ప్రాంతంలోనిపేకాటరాయుళ్లుభయంతో వణికిపోతున్నారు. పోలీసుల దూకుడు చూసి చాలామంది జూదరులుఅండర్‌గ్రౌండ్‌లోకివెళ్లిపోయినట్లు సమాచారం. ఈ ముమ్మర తనిఖీల పట్ల స్థానిక ప్రజలు, ముఖ్యంగా మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# అమరాపురంనకు రెగ్యులర్ తహసీల్దార్ రాకతో ప్రజలకు మెరుగైన రెవెన్యూ సేవలు



– కార్యాలయం రూపు రేఖలను మార్చిన తహసీల్దార్ హనుమంతు

**అమరాపురం, అక్టోబర్ 13,మనంన్యూస్:** అమరాపురంనకు చాలా సంవత్సరాలు తర్వాత రెగ్యులర్ తహసీల్దార్ రావడంతో మండల ప్రజలకు, రైతులకు, అన్ని వర్గాల వారికి మెరుగైన రెవెన్యూసేవలు అందుతున్న సందర్భంగా మండల ప్రజలు తమ హర్షం వ్యక్తం చేయడం కన్పించి. మండల ప్రజలకు మెరుగైన రెవెన్యూ సేవలను అందించడంతో పాటు నూతనంగా ఇక్కడి బాధ్యతలను చేపట్టిన రెగ్యులర్ తహసీల్దార్ బి. హనుమంతుతహసీల్దార్ కార్యాలయం రూపురేఖలను కూడా మర్చి ఓ దేవాలయంలా తీర్చిదిద్దడం విశేషం. ముఖ్యంగా ఎన్నో సంవత్స రాలుగా ఏ ఇంచార్జితహసీల్దార్లు పట్టించుకోని సమాచారహక్కు చట్టం బోర్డులో చేర్పులు మార్పులు చేయడంతో పాటు, ప్రజలకు అందుబాటులో కొత్తగా సమాచారం హక్కు చట్టం బోర్డును ఏర్పాటు చేయడం పట్లమండల ప్రజలురెగ్యులర్తహసీల్దార్ హనుమంతుకు కృతజ్ఞతలు తెలియజేయడం విశేషం. అమరాపురంనకు రెగ్యులర్తహసీల్దార్గా హనుమంతు తమ బాధ్యతలను చేపట్టిన తర్వాత ఆయనతో పాటు మండల రెవె న్యూ ఇన్స్పెక్టర్ విన్సెంట్ ఫాల్, మండల సర్వేయర్ పుట్టరాజు లు త్రిమూర్తులుగా సమన్వయంతో మండల ప్రజలకు మెరుగైన రెవెన్యూసేవలను అందిస్తూ ఆదర్శశీగా నిలుస్తున్నారని మండల ప్రజలు చర్చించుకోవడం కన్పించింది. ఏదిఏమైననుఅమరాపురంనకు రెగ్యు లర్ తహసీల్దార్ను ప్రభుత్వం నియమించడంతో మండలయావన్మంది ప్రజలుతమహర్షంవ్యక్తం చేసారు.

# ప్రభుత్వ శాఖలతో సమన్వయం, డిజిటల్ గవర్నెన్స్



**అనంతపురం, కలెక్టరేట్ అక్టోబర్ 13 మనంన్యూస్ :** ఆంధ్రప్రదేశ్, ప్రధాన అకౌంటెంట్ జనరల్ (అకౌంట్స్ అండ్ ఎంటైటిల్మెంట్స్) కార్యాలయం వారు అక్టోబర్ 14, 15 తేదీలలో అనంతపురంలోని కలెక్టరేట్ కార్యాలయంలోని రెవెన్యూ భవన్లో పెన్షన్ జీపీఎఫ్ అదాలత్ను నిర్వహిస్తున్నారని, పెన్షన్ అండ్ జీపీఎఫ్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని ఆంధ్రప్రదేశ్ ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ (ఏఅండ్ఈ) ఎస్.శాంతిప్రియ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 14న జి బి పి ఎస్ (రిటైర్మెంట్ బెనిఫిట్స్ ప్రాసెసింగ్ సిస్టం ) మరియు పెన్షన్ కేసులను జిపిఎఫ్ కేస్‌లలో ఆన్‌లైన్‌లో పెట్టడంపై డిడిఓలందరికీ వర్క్‌షాప్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈనెల 15న పెన్షనర్లకు సంబంధించిన అంశాలపై సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.పెన్షన్, జీపీఎఫ్, పదవీ విరమణ సేవలకు సంబంధించిన ఇతర అంశాలలో తక్షణ మార్గదర్శకత్వం, ఫిర్యాదుల పరిష్కారం, మద్దతును అందించడం ద్వారా పెన్షన్, జీపీఎఫ్ సేవల అందజేతను సరళతరం చేయడమే ఈ పౌర-కేంద్రీకృత కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని వివరించారు. ప్రభుత్వ శాఖలతో మెరుగైన సమన్వయం, డిజిటల్ గవర్నెన్స్ కార్యక్రమాల ద్వారా పదవీ విరమణ ప్రయోజనాలను సకాలంలో ప్రాసెసింగ్ ను కూడా ఈ అదాలత్ ప్రోత్సహిస్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ తో పాటు సీనియర్ అధికారులు పెన్షనర్లు, ప్రభుత్వ ఉద్యోగులు, డ్రాయింగ్ అండ్ డిస్బర్సింగ్ ఆఫీసర్లు (డీడీవోలు), పెన్షన్ శాంక్షనింగ్ అథారిటీలు (పీఎస్ఏలు)తో

- ఈనెల 14, 15వ తేదీల్లో పెన్షన్ అండ్ జీపీఎఫ్ అదాలత్
- 14న ఆర్‌బిపిఎస్,పెన్షన్ కేసులను జిపిఎఫ్ కేస్‌లలో ఆన్‌లైన్‌లో పెట్టడంపై డిడిఓ లందరికీ వర్క్‌షాప్ ఏర్పాటు
- 15న పెన్షనర్లకు సంబంధించిన అంశాలపై సమావేశం
- ఆంధ్రప్రదేశ్ ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ (ఏఅండ్ఈ) ఎస్.శాంతిప్రియ

నేరుగా మాట్లాడి పెన్షన్, జీపీఎఫ్‌కు సంబంధించిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. అనంతపురం, శ్రీ సత్యసాయి పుట్టపర్తి జిల్లాలకు సంబంధించి ఈ అదాలత్‌నునిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. సంబంధితజిల్లాలకుచెందిన ప్రభుత్వఉద్యోగులు, పెన్షనర్లు,డీడీవోలు,పీఎస్ఏలుకార్యక్రమంలో పాల్గొని వేగవంతమైన,పారదర్శకమైన, ఇబ్బందులు లేని పదవీవిరమణసేవలను పొందాలని విజ్ఞప్తి చేశారు.

# సమాచారాన్ని నిర్ణీత గడువులోగా అర్జీదారులకు అందించాలి

– జిల్లా వ్యవసాయ అధికారి ఎన్. సాలు రెడ్డి

**అనంతపురం, కలెక్టరేట్ అక్టోబర్ 13 మనంన్యూస్ :** సమాచార హక్కు చట్టం-2005 కింద దరఖాస్తుదారులు కోరిన సమాచారాన్ని నిర్ణీత గడువులోగా అందించాలని జిల్లా వ్యవసాయ అధికారి ఎన్. సాలు రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం అనంతపురంలోని జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయంలో సమాచార హక్కు చట్టం ( ఆర్‌టిఐ ) వారోత్సవాల్లో భాగంగా జిల్లాలోని డీడీఓలకు సమాచార హక్కు చట్టంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ, సమాచార హక్కు చట్టం అమలుపై అధికారులు, సిబ్బంది పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రతి కార్యాలయంలో ప్రజా సమాచార అధికారులు ( పిఐఓలు), సహాయ ప్రజా సమాచార అధికారులు ( ఏపీఐఓలు) వివరాలను తెలిపే నోటీసు బోర్డులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.అదేవిధంగా, సమాచార హక్కు చట్టంలోని సెక్షన్ 4(1)(బి) ప్రకారం వెల్లడించాల్సిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు నవీకరించి, ప్రజలకు అందుబాటులో ఉంచాలని సూచించారు. చట్ట నిబంధనలను తప్పనిసరిగా పాటిస్తూ, పారదర్శకమైన పరిపాలనకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సమాచార హక్కు చట్టం జిల్లా సమన్వయ కమిటీ సభ్యులు బి.లాల్యానాయక్,సమాచార హక్కు పరిరక్షణసంఘంఅనంతపురం అధ్యక్షులు హోన్నూరప్ప, ఆర్.టి.ఐ యాక్ట్ ఫైట్ ఫర్ రైట్ వ్యవస్థాపకులు కె.పి. రాజు, సమాచార హక్కు చట్టం పరిరక్షణ సంఘం జనరల్ సెక్రటరీ మీనా బాల, సమాచార హక్కు చైతన్య వేదిక అనంతపురం అధ్యక్షులు



రాయల కొండయ్య పాల్గొన్నారు.అలాగే, రోజా పుష్పలత, సహాయ వ్యవసాయ సంచాలకులు ( ఎస్‌టిఎల్),హేమావతి,సహాయ వ్యవసాయ సంచాలకులు ( ఎఫ్‌సిఓల్యాబ్ ),అర్చన,సహాయ వ్యవసాయ సంచాలకులు( భూ సంరక్ష ఆర్.రాకేష్ నాయక్, వ్యవసాయ అధికారి, సునీత, వ్యవసాయ అధికారి, అర్చన, భూసంరక్షణ విభాగం సహాయ వ్యవసాయ సంచాలకులు, జిల్లా వ్యవసాయ కార్యాలయ పరిపాలన అధికారి ఎస్. బాలాజీ నాయక్, పర్యవేక్షకులు రాజ్యలక్ష్మి, జిల్లా అధికారులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వైయస్సార్సీపి చైర్మన్ అభ్యర్థి ఎన్ వెంకటలక్ష్మి పేరు ఖరార్

**గుంతకల్లు, అక్టోబర్ 12 మనంన్యూస్ :** మున్సిపాలిటీ రిజర్వేషన్లు పరంగా గుంతకల్ చైర్మన్ బిసి మహిళకు కేటాయించిన క్రమంలో వైఎస్ఆర్సిపి అభ్యర్థిగా చైర్మన్ మాజీ ఎమ్మెల్యే గాది లింగప్ప భార్య ఎన్ వెంకటలక్ష్మి పేరు ఖరారైనట్లు తెలుస్తోంది. ఈమె కూడా కౌన్సిలర్గా ఐదు సంవత్సరాలు సేవలందించారు. మాజీ ఎమ్మెల్యే ఎన్ గాది లింగప్ప బీసీలలో బలమైన నాయకుడు ఈ నేపథ్యంలోనే ఆయనకూతురు మాజీ ఎమ్మెల్యే నీలావతి కూడా ఎమ్మెల్యేగా ,ఆమె సోదరుడు గాదిలింగేశ్వర బాబు కూడా రాజకీయాల్లో వైసీపీలో బలమైన నాయకుడిగా కొనసాగు తున్నారు. ఈ క్రమంలోనే ఎన్ వెంకటలక్ష్మికి వైఎస్ఆర్సిపి పార్టీ అధిష్టానం నుంచి టికెట్ ఖరారు అయినట్లు తెలుస్తోంది.



# పంటలు సాగు చేసిన ప్రతి రైతు తప్పని సరిగా ఈకెవైసి నమోదు చేసుకోండి

– రొళ్ల మండల వ్యవసాయ శాఖ అధికారి వెంకట బ్రహ్మం



**రొళ్ల, అక్టోబర్ 13,మనంన్యూస్:** రొళ్ల మండలంలో ఈ ఖరీఫ్‌లో సాగు చేసిన ప్రతి ఒక్క రైతులు తప్పనిసరిగా పంట నమోదు ఈకెవైసిని చేసుకోవాల్సిందిగా రొళ్ల మండల వ్యవసాయ శాఖ అధికారి వెంకట బ్రహ్మంతెలిపారు.తన కార్యాలయంలో మంగళవారం విలేకరులతో అయన మాట్లాడుతూ 2026 ఖరీఫ్ సీజన్కు సంబంధించి ఇంతవరకు ప్రతి రైతు పంట సాగు చేసిన వివరాలను రైతు సేవ కేంద్రం సిబ్బంది నమోదు చేయడం జరిగిందన్నారు . కావున ప్రతి రైతు తప్పనిసరిగా ఈ కె వై సి చేయించుకోవాలన్నారు.ఈ కె వై సి ప్రక్రియ ఓటీపీ ద్వారా లేదా రైతు సేవా కేంద్రం దగ్గర సిబ్బంది ద్వారా చేసుకోవచ్చున్నారు.కావున రైతు సోదరులు ఈనెల 18 లోపల ఈ ప్రక్రియను పూర్తి చేసుకోవాలన్నారు. ఒక వేళ చేసుకొని యడల పంట నమోదు ద్వార కలిగే ప్రయోజనాలను ప్రభుత్వం ద్వారా అందించే సంక్షేమ పథకాలను పొందలేరన్నారు.అదేవిధముగా రొళ్ల మండల వ్యవసాయ కార్యాలయం నందు నేడు బుధవారం నుండి రెండు రోజులు రైతు సేవ కేంద్రాలలో ఇంకా ఉలవ తీసుకొని,మిగిలిన రైతులు ఉంటే ఏపీసీన్ఫ్ సిబ్బంది ఆధ్వర్యంలో సేంద్రీయ పద్ధతులు వివరిస్తారన్నారు. వారు రొళ్ల వ్యవసాయ శాఖకార్యాలయం నందు వెరిఫికేషన్ పూర్తి చేసుకొనిఏపీసీన్ఫ్ ఆధ్వర్యంలో సేంద్రియ విధానములో పెల్లటైజేషన్ పాటించే ,ఉలవ విత్తే రైతులు మాత్రమే రిజిస్ట్రేషన్ చేసుకోవా ల్సిందిగా ఏఓ వెంకట బ్రహ్మం కోరారు.

# ఏపీఎస్ఆర్టీసీ శ్రీ సత్య సాయి జిల్లా రీజన్‌లో 1/9 సర్క్యులర్‌ను అమలు చేయాలి

రీజినల్ కమిటీ పిలుపుమేరకు మడకశిర డిపోలో ఎర్ర బ్యాడ్జిలు ధరించి నిరసన



**మడకశిర, అక్టోబర్ 13,మనంన్యూస్:** శ్రీ సత్య సాయి జిల్లా ఏపీఎస్ఆర్టీసీ రీజినల్ పరిధిలో 1/19 సర్క్యులర్ ను అమలు చేయనందుకు నిరసనగా మడకశిర ఆర్‌టిసి డిపోలో రెండవ రోజైన మంగళవారం ఎన్ఎంయూఏ గ్యారేజ్ కమిటీ ఆధ్వర్యంలో ఆర్టీసీ ఉద్యోగస్తులు మొదటి విధులు నుండి ఎర్ర బ్యాడ్జిలు ధరించినిరసన కార్యకమంనిర్వహించారు.ఈ సందర్భంగా ఎన్ఎంయుఏ మడకశిర డిపో అధ్యక్షుడు ముద్దప్ప మాట్లాడుతూ ఎన్ఎంయుఏ శ్రీ సత్య సాయి జిల్లా కమిటీ ఆదేశాలమేరకు సర్క్యులర్ 1/19 ను జిల్లా వ్యాప్తంగా అమలు చేయాలని కోరుతూ మడకశిర ఆర్టీసీ డిపోలో డిపో గ్యారేజ్ సిబ్బంది ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమశీ రెండవ రోజు మంగళవారం కూడా నిర్వహించడం జరిగిందన్నారు.ఎన్ఎంయుఏ యూనియన్ నాయకులు హాజరై మొదటి విధులు నుండి ఎర్ర బ్యాడ్జిలు ధరించి నిరసన కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందన్నారు. సర్క్యులర్ 1/19 ను వెంటనే అమలు చేయకపోతే మాత్రం తమ నిరసన కార్యక్రమాలను మరింత ఉధృతం చేస్తామని వారుహెచ్చ రించారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎంయుఏ నాయకులు కరియప్ప,ముద్దప్ప,పురుషోత్తం,అజిజ్, సుదర్శన్,నాగరాజు,రాయప్ప, రామాంజినేయులు, నాయక్, మల్లికార్జున తదితరులు, గ్యారేజ్ సిబ్బంది పాల్గొన్నారు.

# టిడిపి చైర్మన్ రేసులో తలారి సరోజమ్మ



**గుంతకల్లు, అక్టోబర్ 12 మనం న్యూస్ :** మున్సిపల్ చైర్మన్ టికెట్ బీసీ మహిళకు కేటాయించిన నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ నుంచి విశేష రాజకీయ అనుభవం ఉన్న తలారి సరోజమ్మ తెరమీదకి వచ్చారు. వాల్మీకి సామాజిక వర్గానికి చెందిన తలారి సరోజమ్మ మూడు దపాలు కౌన్సిలర్ గా గెలుపొందారు. ప్రస్తుతం టిడిపి జిల్లా తెలుగు మహిళా ఉపాధ్యక్షురాలుగాకొనసాగుతున్నారు.సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న తలారి సరోజమ్మ విద్యా కమిటీ చైర్మన్గా కూడా రెండు దఫాలు పనిచేశారుబీసీ మహిళకు చైర్మన్ రిజర్వేషన్ రావడంతో ఈమె పేరు పట్టణంలోసంచలనమైంది. ముఖ్యంగాగుణగణాల్లో ఎంతోమంచికి మారు పేరు గా అందర్నీ ఆప్యాయంగా పలకరించే స్వభావం ఈమె సొంతం. ఈ నేపథ్యంలోనేమున్సిపల్ చైర్మన్టికెట్ రేసులోఉన్నట్లు విశ్వసనీయ సమాచారం.

# అన్నపూర్ణదేవిగా భక్తులకు దర్శనం ఇచ్చిన కనకదుర్గా

-మూడవ రోజు కొనసాగిన దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు.

**కుందుర్పి, అక్టోబరు 13 మనం న్యూస్ :** పలు ఆలయాలులో కొలువుదీరిన కుందుర్పమ్మ, కనకదుర్గమ్మ కన్యకా పరమేశ్వరి లు అన్నపూర్ణ దేవి రూపంలో అలంకార రూపంలోనే భక్తులకు దర్శనం బాగ్యం కల్పించారు. మంగళవారం మండల కేంద్రమైన కుందుర్పిలోని కుందుర్పమ్మ కనకదుర్గమ్మ, కన్యకా పరమేశ్వరి ఆలయాలలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు మూడో రోజు కొనసాగింది. ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో వేద మంత్రాల నడుమ విశేష పూజలు, శాస్త్రోక్తంగా అభిషేకాలు నిర్వహించారు. తొలత అమ్మవారిని వివిధ రకాల పూలమాలలతో శోభయ మానంగా అలంకరించి నైవేద్యం సమర్పించినారు. భక్తులు అన్నపూర్ణే సదా పూర్ణే శంకర ప్రాణ వల్లబే దాన వైరాగ్య నిర్ధర్థం బిచ్చం దేహి చా పార్వతీ అనే నామ స్మరణలు చేసారు. దుర్గామాత అన్నపూర్ణ దేవి కరణతో. ప్రతిఇంటా సిరుసంపదలు ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు ప్రజల అందరికీ ఆయురారోగ్యాలు కలగాలని అనుగ్రహంను కలగేలా అమ్మవారిని శరణు శరణు అంటు వేడుకొన్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# మడకశిర నగరపంచాయతీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కలసి కట్టుగా పాటు పాడుదాం

- వైసీపీ విస్తృత స్థాయి సమావేశంలో మాజీ ఎమ్మెల్యే వైటి ప్రభాకర్ రెడ్డి



**మడకశిర, అక్టోబర్ 13,మనంన్యూస్:** త్వరలోనే జరగనున్న మడకశిర నగరపంచాయతీ ఎన్నికల్లో అన్ని వార్డులలో వైసీపీ అభ్యర్థుల గెలుపే ధ్యేయంగా జగనన్న సైనికులు అందరు కలసి పాటుపాడుదామని స్థానిక మాజీ ఎమ్మెల్యే, వైసీపీ సిఇసి సభ్యుడు వైటి ప్రభాకర్ రెడ్డి తెలిపారు. మడకశిర పట్టణంలోని ఆదిరెడ్డి పాళ్యంలో గల షాదీ మహల్ లో మంగళవారం వైసీపీ పట్టణ స్థాయి వైసీపీ వస్తృత సమావేశం నిరహించారు. ఈ సమావేశంనకు మాజీ ఎమ్మెల్యే ఎలైటిపితో పాటు వైసీపీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యుడు వైసీ గోవర్ధన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి జీబీ శివకుమార్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రతి వార్డు స్థాయిలో పార్టీ కార్యక్రమాలను మరింత సమన్వయంతో ముందుకు తీసుకెళ్లాలన్నారు. నాయకులు, కార్యకర్తలు పరస్పర సహకారంతో ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. అలాగే రానున్న మున్సిపల్ ఎన్నికల్లో మున్సిపల్ చైర్మన్ తో పాటు 23 వార్డుల్లో కూడా కౌన్సిలర్ల గెలుపే లక్ష్యంగా అందరూ సమన్వయంతో పనిచేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీరాజ్ కార్యదర్శి నాగభూషణ్ రెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ కల్లుమర్రి శ్రీరాములు, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు నరసింహమూర్తి, వైఎస్ఆర్సీపీ నాయకులు బేఖరి నాగరాజు, జిల్లా పంచాయతీ రాజ్ ఉపాధ్యక్షుడు చిరంజీవి,జిల్లా సోషల్ మీడియా ఉపాధ్యక్షుడు నగేష్, జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి అన్సర్ ఖాన్, పట్టణ ఉపాధ్యక్షుడు గోపి, పట్టణ మహిళా అధ్యక్షురాలు అంజలి, మాజీ కౌన్సిలర్లు సిద్దప్ప,ఫకృద్దీన్, నియోజకవర్గ పబ్లిసిటీ విభాగం అధ్యక్షుడు సికిందర్, పట్టణ బూత్ మేనేజర్ రవీంద్రారెడ్డి, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ధను,పట్టణ పబ్లిసిటీ అధ్యక్షుడు రఘునందన్,తదితరులు పట్టణ వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, జగనన్న సైనికులు పాల్గొన్నారు.

# దసరా నవరాత్రుల్లో అమ్మవార్లకు విశేష అలంకరణలు







**ధర్మవరం, అక్టోబరు 13, మనం న్యూస్ :** దసరా శరన్నవరాత్రుల సందర్భంగా ధర్మవరం పట్టణంలోని పలు ఆలయాల్లో మంగళవారం మూడో రోజు అమ్మవార్లకు విశేష అలంకరణలు చేసి భక్తులకు దర్శనం కల్పించారు. వివిధ రూపాల్లో అమ్మవార్లు కొలువుదీరడంతో ఆలయాలు భక్తులతో సందడిగా మారాయి. పట్టణంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానంలో అమ్మవారు మోహిని అలంకరణలో దర్శనమిచ్చారు. కొత్తపేట ఆంజనేయస్వామి ఆలయం సమీపంలోని శ్రీ విజయ జ్ఞాన చౌడేశ్వరి దేవి ఆలయంలో అన్నపూర్ణేశ్వరి దేవిగా, సాలే వీధిలోని అంబా భవానీ దేవాలయంలో సంతానలక్ష్మిగా అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. వాసవి దేవాలయంలో వాసవి దేవి అలంకరణలో, పట్టణంలోని సాయిబాబా దేవాలయంలో అన్నపూర్ణేశ్వరి దేవి అలంకరణలో అమ్మవార్లు కొలువుదీరారు. శ్రీనివాస నగర్‌లోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో హంస వాహన అలంకరణలో అమ్మవారు దర్శనమిచ్చారు. తొగట వీధిలోని శ్రీ శాంతకళ చౌడేశ్వరి దేవి ఆలయంలో శ్రీ అన్నపూర్ణేశ్వరి దేవి అలంకరణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. దసరా నవ రాత్రుల సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు





నిర్వహించగా, భక్తులు అమ్మవార్లను దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. పట్టణంలోని ఆలయాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి.

# 43 మంది బాధితులకు రూ.12.30 లక్షల ఆర్థిక సాయం

- ఎమ్మెల్యే బాలకృష్ణ ఆదేశాలతో లబ్ధిదారులకు చెక్కుల అందజేత



**హిందూపురం (మనం న్యూస్) అక్టోబర్ 13.** అనారోగ్యం, వివిధ అత్యవసర పరిస్థితుల్లో వైద్య చికిత్సలు చేయించుకుని ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధిత కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా ఆర్థిక భరోసా లభించింది. హిందూపురం ఎమ్మెల్యే, పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ చొరవతో మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంగళవారం హిందూపురంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు మొత్తం 43 మంది లబ్ధిదారులకు రూ.12.30 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శులు డాక్టర్ సురేంద్ర, శ్రీనివాసరావు, వీరయ్య, బాలాజీ ఈ కార్యక్రమంలో పాల్గొని బాధితులు, వారి కుటుంబ సభ్యులకు చెక్కులను స్వయంగా అందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ వైద్య చికిత్సల కోసం ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపయోగకరంగా నిలుస్తోందన్నారు. అర్హులైన బాధితులకు సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం అందేలా ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రజలకు అవసరమైన సమయంలో అండగా నిలవడంతో పాటు వైద్య చికిత్సల కారణంగా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా సహాయం అందించేందుకు ఎమ్మెల్యే కార్యాలయం కృషి చేస్తోందన్నారు. సీఎంఆర్ఎఫ్ కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులైన బాధితుల వివరాలను పరిశీలించి, వారికి సహాయం మంజూరయ్యేలా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందుకున్న లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో వైద్య ఖర్చులకు సహాయంగా సీఎంఆర్ఎఫ్ నిధులు మంజూరు కావడం తమకు ఎంతో ఊరటనిచ్చిందన్నారు. సహాయం అందేలా చొరవ చూపిన ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాటుకూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.




# ఐకమత్యంతో సంఘాన్ని బలోపేతం చేద్దాం

- ధర్మవరం ధన్వంతరి వైద్య నారాయణ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక
- అధ్యక్షుడిగా కడియాల నారాయణస్వామి ఎంపిక

**ధర్మవరం అక్టోబర్ 13 మనం న్యూస్:** నాయి బ్రాహ్మణుల ఐకమత్యాన్ని మరింత బలోపేతం చేస్తూ, కుల బాంధవుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పని చేయాలని నాయి బ్రాహ్మణ కుల బాంధవులు మాల్యవంతం రామచంద్ర, సీతారామయ్య, ఆంజనేయులు, ఈశ్వరయ్య, రామాంజనేయులు, లింగమయ్య పేర్కొన్నారు. ధర్మవరం ధన్వంతరి వైద్య నారాయణ కమిటీని మంగళవారం ధర్మవరం పట్టణంలోని ఎన్జీ హోమ్‌లో నాయి బ్రాహ్మణ కుల బాంధవులు మాల్యవంతం రామచంద్ర, సీతారామయ్య, ఆంజనేయులు, ఈశ్వరయ్య, రామాంజనేయులు, లింగమయ్య తదితరుల ఆధ్వర్యంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కుల బాంధవులు మాట్లాడుతూ, నాయి బ్రాహ్మణులందరూ ఐకమత్యంతో ఉంటూ తమ సమస్యలను తామే పరిష్కరించుకునే దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కుల బాంధవులకు ఏదైనా విపత్కర పరిస్థితి ఎదురైనప్పుడు అందరూ ఒక్కటై పోరాడి సమస్యలను పరిష్కరించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. ఒక పుల్లను విరవడం సులభమేనని, వంద పుల్లలు ఒకచోట చేరితే విరవడం కష్టమని ఉదాహరణగా వివరిస్తూ, సంఘీభావం, ఐకమత్యం ద్వారానే సంఘాన్ని బలోపేతం చేయగలమని తెలిపారు. భవిష్యత్తులోనూ ఇదే సఖ్యతను కొనసాగించాలని కోరారు.

**నూతన కమిటీ వివరాలు:**

ధర్మవరం ధన్వంతరి వైద్య నారాయణ కమిటీకి ఏకగ్రీవంగా ఎంపికైన నూతన కార్యవర్గం వివరాలు ఇలా ఉన్నాయి.

- అధ్యక్షుడు: కడియాల నారాయణస్వామి
- గౌరవాధ్యక్షుడు: సీతారామయ్య
- ఉపాధ్యక్షుడు: తాడిమర్రి ఆదినారాయణ
- ప్రధాన కార్యదర్శి: నాగసముద్రం మారుతి
- కోశాధికారి: కొడవలపల్లి జనార్ధన్

ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు కడియాల నారాయణస్వామి మాట్లాడుతూ, తనపై నమ్మకంతో ధన్వంతరి వైద్య నారాయణ కమిటీ అధ్యక్ష బాధ్యతలు అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో అందరినీ కలుపుకొని కుల బాంధవులకు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పార్టీలకు అతీతంగా నాయి బ్రాహ్మణ కుల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన నాయి బ్రాహ్మణ కుల బాంధవులకు భోజన వసతి కల్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల నుంచి విచ్చేసిన నాయి బ్రాహ్మణ కుల బాంధవులు, సంఘ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్టీ కేసుల నమోదుకు అనుమతి పేరుతో జాప్యమా?

- తాడిమర్రి ఎస్ఐ తీరుపై ఏపీ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు కేశగాళ్ల వెంకటేష్ ఆగ్రహం
- దళితుల భూముల ఆక్రమణపై తక్షణమే కేసులు నమోదు చేయాలని డిమాండ్

**ధర్మవరం(తాడిమర్రి), అక్టోబర్ 13, మనంన్యూస్:** దళితుల భూముల ఆక్రమణ, దాడి ఘటనలపై ఫిర్యాదు చేసినా పోలీసులు స్పందించడం లేదని ఏపీ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు కేశగాళ్ల వెంకటేష్ ఆరోపించారు. ఎస్సీ, ఎస్టీ కేసులు నమోదు చేయాలంటే ఎస్పీ అనుమతి కావాలని



తాడిమర్రి ఎస్ఐ కృష్ణవేణి చెప్పినట్లు పేర్కొంటూ ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం తాడిమర్రిలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ప్రజాసంఘాల నాయకులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ శ్రీ సత్యసాయి జిల్లాలో దళితుల భూములకు రక్షణ లేకుండా పోతోందని ఆరోపించారు. ఆత్మకూరు గ్రామంలో దళితుల భూముల విషయంలో ఆయుధాలతో దాడి చేసి, హత్యాయత్నానికి పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధితురాలు పెదగంగాద్రి చిన్న గంగాద్రి కుటుంబానికి అనుకూలంగా సివిల్ కోర్టు తీర్పులు, వీడియో ఆధారాలు ఉన్నాయని, అయినప్పటికీ అనుమతుల పేరుతో జాప్యం చేయడం సరికాదన్నారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు బిల్లె కాటమయ్య, అతని అనుచరులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టంతో పాటు హత్యాయత్నం, అక్రమ ఆక్రమణ, నేరపూరిత బెదిరింపులకు సంబంధించిన ఆరోపణలపై చట్టప్రకారం కేసులు నమోదు చేయాలని కోరారు. రెవెన్యూ, పోలీసు అధికారులు భూకబ్జా ఆరోపణలపై తక్షణమే స్పందించి బాధితులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

**3.50 ఎకరాల భూమిని పునరుద్ధరించాలి**

ఎం. అగ్రహారం రెవెన్యూ పరిధిలోని సర్వే నంబరు 509-ఏ1లో ఉన్న 3.50 ఎకరాల భూమిని అక్రమంగా తొలగించారని ఆరోపిస్తూ, దానిని వెంటనే పునరుద్ధరించాలని నాయకులు డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంపై గతంలో పత్రికల్లో కథనాలు ప్రచురితమైనా, అధికారులకు వినతిపత్రాలు సమర్పించినా స్పందన లేదని అసహనం వ్యక్తం చేశారు. గతంలో దాడిలో గాయపడిన వారిపైనే పోలీసులు కేసులు నమోదు చేశారంటూ నాయకులు విమర్శించారు. పోలీసు, రెవెన్యూ అధికారుల నిర్లక్ష్య వైఖరిని విడనాడి బాధితులకు న్యాయం చేయాలని కోరారు. తక్షణమే స్పందించి కేసులు నమోదు చేయకపోతే జిల్లా ఎస్పీ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు కళ్యాణ్, ప్రభాస్, బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు సాకే వినయ్‌కుమార్, జిల్లా కార్యదర్శి రాంప్రసాద్, బహుజన నాయకుడు సాకే కుళ్లాయప్ప, డీఎస్పీ పార్టీ నాయకులు ఓం శేఖర్, బాబు తదితరులు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యం



**-మున్సిపాలిటీ పరిధిలో 150 మంది లబ్ధిదారులకు ఇంటి పొజిషన్ పత్రాల పంపిణీ**

**పెనుకొండ అక్టోబర్ 13 మనం న్యూస్** అర్హులైన పేదల సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత మరియు జౌళి శాఖల మంత్రి సవిత అన్నారు. పెనుకొండలోని తన క్యాంపు కార్యాలయంలో మున్సిపాలిటీ పరిధికి చెందిన 150 మంది లబ్ధిదారులకు మంత్రి ఇంటి పొజిషన్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. సొంతింటి కోసం ఎదురుచూస్తున్న పేదలకు ఇళ్ల స్థలాలకు సంబంధించిన పొజిషన్ పత్రాలు అందించడం సంతోషంగా ఉందన్నారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని, అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి న్యాయం జరిగేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఇంటి పొజిషన్ పత్రాలు అందుకున్న లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ పరిధిలోని కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వాల్మీకులు ఐక్యంగా పోరాడి రాజకీయ ప్రాతినిధ్యం పొందాలి

**- జిల్లా వాల్మీకి ఉద్యోగ సంఘం పిలుపు**



**హిందూపురం (మనం న్యూస్) అక్టోబర్ 13:** రిజర్వేషన్లు ఖరారైన నేపథ్యంలో వాల్మీకి సామాజికవర్గం ఐక్యంగా ముందుకు సాగి రాజకీయ ప్రాతినిధ్యాన్ని సాధించాలని జిల్లా వాల్మీకి ఉద్యోగ సంఘం పిలుపునిచ్చింది. జనాభా, ఓటర్ల సంఖ్య పరంగా ప్రాధాన్యత ఉన్న ప్రాంతాల్లో వాల్మీకి సామాజికవర్గానికి తగిన రాజకీయ అవకాశాలు కల్పించాలని సంఘం ప్రతినిధులు కోరారు. జనాన్ని సమీకరించి, ఐకమత్యంతో తమ బలాన్ని చాటుకుంటూ రాజకీయ పార్టీల నుంచి టికెట్లు సాధించేందుకు కృషి చేయాలని సూచించారు. జిల్లాలో వాల్మీకి సామాజికవర్గానికి గణనీయమైన సంఖ్యలో ఓటర్లు ఉన్నారని, ఈ నేపథ్యంలో తమ జనాభా బలానికి అనుగుణంగా రాజకీయ ప్రాతినిధ్యం దక్కేలా నాయకులు, ప్రజలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. బలమైన ఓటరు పునాది ఉన్న ప్రాంతాల్లో సీట్ల కోసం గట్టిగా డిమాండ్ చేయాలని, కేవలం పరిమిత స్థానాలకే కాకుండా ఎక్కువ నియోజకవర్గాల్లో పోటీ చేసే అవకాశాలను సాధించేందుకు ప్రయత్నించాలని అభిప్రాయపడ్డారు. రాజకీయంగా ఎదగాలంటే సామాజికవర్గంలోని నాయకులు, యువత, ఉద్యోగులు, ప్రజలు పరస్పర సహకారంతో ముందుకు సాగాలని సంఘం ప్రతినిధులు సూచించారు. వ్యక్తిగత విభేదాలను పక్కనపెట్టి ఉమ్మడి లక్ష్యంతో పనిచేస్తే రాజకీయ పార్టీల దృష్టిని ఆకర్షించవచ్చని పేర్కొన్నారు. టికెట్లు సాధించడంతో పాటు పోటీ చేసే అభ్యర్థుల విజయానికి కూడా సంఘటితంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. వాల్మీకి సామాజికవర్గానికి చెందిన అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిస్తే వారి విజయానికి తమ సంఘాలు అండగా ఉంటాయని జిల్లా వాల్మీకి ఉద్యోగ సంఘం స్పష్టం చేసింది. రాజకీయ ప్రాతినిధ్యం పెంపొందించుకోవడం ద్వారా సామాజికవర్గ అభివృద్ధికి మరిన్ని అవకాశాలు కల్పించుకోవచ్చని పేర్కొంది. వాల్మీకులంతా ఐక్యంగా ఉండి, రాజకీయ హక్కుల సాధన కోసం కృషి చేయాలని సంఘం ప్రతినిధులు కోరారు.

# ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు పోలీసుల అవగాహన

**- హరేసముద్రంలో గ్రామసభ.. గ్రామంలో పోలీసుల పాదయాత్ర**



**బొమ్మనహాల్, అక్టోబరు 13 మనం న్యూస్:** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు పోలీసు అధికారులు చర్యలు చేపడుతున్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బొమ్మనహాల్ ఎస్సై ఆధ్వర్యంలో మంగళవారం హరేసముద్రం గ్రామంలో గ్రామస్థులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల సమయంలో ప్రతి ఒక్కరూ సంయమనం పాటించాలని, గ్రామంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడరాదని పోలీసులు సూచించారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా సాగేందుకు గ్రామస్థులందరూ పోలీసులకు సహకరించాలని కోరారు. ఎలాంటి గొడవలు, వివాదాలకు తావివ్వకుండా ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికల్లో పాల్గొనాలని అవగాహన కల్పించారు. అనంతరం గ్రామంలోని ప్రధాన వీధులు, జనసంచారం అధికంగా ఉండే ప్రాంతాల్లో పోలీసులు పాదయాత్ర నిర్వహించారు. ప్రజలకు భద్రతపై భరోసా కల్పిస్తూ, ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎన్నికలు సజావుగా జరిగేలా పోలీసు శాఖ నిరంతరం పర్యవేక్షిస్తుందని అధికారులు తెలిపారు.



# రేషన్ కార్డుదారులకు డెడ్‌లైన్.. అక్టోబర్ 15 చివరి గడువు

**- ఈ-కేవైసీ, ఆధార్‌తో అనుసంధానమైన మొబైల్ నంబర్ నమోదు తప్పనిసరి**

**-పెండింగ్‌లో ఉంటే రేషన్ యూనిట్లు, బియ్యం కేటాయింపుపై ప్రభావం**

**-జేసీ మౌర్య భరద్వాజ్ స్పష్టీకరణ**



**పుట్టపర్తి, అక్టోబర్ 13 మనం న్యూస్:** రేషన్ కార్డుదారులు అప్రమత్తం కావాల్సిన సమయం ఆసన్నమైంది. ఈ-కేవైసీ నమోదు, ఆధార్‌తో అనుసంధానమైన మొబైల్ నంబర్ వివరాల నవీకరణకు అక్టోబర్ 15వ తేదీతో గడువు ముగియనుంది. జిల్లాలో ఇంకా వేలాది రేషన్ యూనిట్లకు ఈ-కేవైసీ పూర్తికాకపోగా, సగానికి పైగా రైస్ కార్డులకు ఆధార్‌తో అనుసంధానమైన మొబైల్ నంబర్ల నమోదు పెండింగ్‌లో ఉంది. ఈ నేపథ్యంలో లబ్ధిదారులందరూ గడువులోగా ప్రక్రియను పూర్తి చేసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ సూచించారు. జిల్లాలో మొత్తం 17,34,028 రేషన్ యూనిట్లు ఉండగా, ఇప్పటివరకు 16,32,378 యూనిట్లకు ఈ-కేవైసీ పూర్తయింది. మరో 50,427 యూనిట్లకు ప్రక్రియ పెండింగ్‌లో ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ-కేవైసీ పూర్తికాని వారు తమ సమీపంలోని రేషన్ దుకాణాన్ని సంప్రదించి నమోదు చేయించుకోవాలని సూచించారు. గ్రామ, వార్డు సచివాలయాల్లోనూ సంబంధిత సిబ్బంది సహాయంతో ఈ-కేవైసీ ప్రక్రియను పూర్తి చేసుకోవచ్చని తెలిపారు. గడువులోగా నమోదు చేయని యూనిట్లకు రేషన్ సరుకుల కేటాయింపుపై ప్రభావం పడే అవకాశం ఉన్నందున లబ్ధిదారులు నిర్లక్ష్యం చేయవద్దని స్పష్టం చేశారు. ఇదిలా ఉండగా, జిల్లాలోని 5,81,543 రైస్ కార్డుల్లో ఇప్పటి వరకు 2,68,886 కార్డులకు మాత్రమే ఆధార్‌తో అనుసంధానమైన మొబైల్ నంబర్లు నమోదయ్యాయి. ఇంకా 3,12,657 కార్డులకు సంబంధించి మొబైల్ నంబర్ల నమోదు పెండింగ్‌లో ఉంది. ఇది మొత్తం కార్డుల్లో 53.76 శాతంగా ఉంది. లబ్ధిదారులు తమ ఆధార్‌కు అనుసంధానమైన పనిచేస్తున్న మొబైల్ నంబర్‌ను రేషన్ డీలర్ వద్ద నమోదు చేయించుకోవాలని, అవసరమైతే సంబంధిత తహశీల్దార్ కార్యాలయాన్ని సంప్రదించాలని అధికారులు సూచించారు. రేషన్ సేవల్లో ఎలాంటి అంతరాయాలు తలెత్తకుండా ఈ-కేవైసీ, మొబైల్ నంబర్ నమోదు ప్రక్రియలను అక్టోబర్ 15లోగా పూర్తి చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ కోరారు. ఈ ప్రక్రియలో ఏవైనా సమస్యలు ఎదురైతే 085552 88566 నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు.

# 28వ రోజుకు చేరిన వీఆర్‌ఏల ధర్నా

**- రూ.21 వేల కనీస వేతనం కోసం నిరసన గళం.. పట్టించుకునేదెవరు?**

**- పండుగ వేళా పస్తుల బాధలేనా? రూ.10 వేలతో కుటుంబ పోషణ కష్టమంటున్న గ్రామ రెవెన్యూ సహాయకులు**



**బొమ్మనహాల్ అక్టోబరు 13, మనం న్యూస్:** కనీస వేతనం అందక కుటుంబ పోషణ భారంగా మారిందని బొమ్మనహాల్ మండల గ్రామ రెవెన్యూ సహాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన ధర్నా మంగళవారానికి 28వ రోజుకు చేరుకుంది. ఇన్ని రోజులుగా నిరసన కొనసాగిస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడంతో వారు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.

**రూ.10 వేలతో కుటుంబం ఎలా గడవాలి**

ప్రస్తుతం నెలకు అందుతున్న రూ.10 వేల వేతనం నిత్యావసర సరుకుల కొనుగోలు, పిల్లల చదువులు, కుటుంబ అవసరాలకు ఏమాత్రం సరిపోవడం లేదని వీఆర్‌ఏలు వాపోయారు. పెరుగుతున్న ధరలతో నెలవారీ ఖర్చులు భారంగా మారాయని, అరకొర వేతనంతో కుటుంబాన్ని నెట్టుకురావడం కష్టంగా ఉందని తెలిపారు. పండుగ సమయంలో కుటుంబ సభ్యులకు కొత్త బట్టలు కొనివ్వాలన్నా, ఇంటికి అవసరమైన సరుకులు సమకూర్చుకోవాలన్నా ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

**రూ.21 వేల కనీస వేతనం చెల్లించాలి**

తమ శ్రమకు తగిన ప్రతిఫలం అందేలా ప్రభుత్వం స్పందించి నెలకు రూ.21 వేల కనీస వేతనం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. కుటుంబ పోషణకు సరిపడా వేతనం అందిస్తే తమకు ఎంతో ఊరట లభిస్తుందని పేర్కొన్నారు. 28 రోజులుగా ఆందోళన చేస్తున్నా తమ సమస్యలు పరిష్కారం కాకపోవడం బాధాకరమని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, సంబంధిత అధికారులు స్పందించి తమ డిమాండ్లను పరిష్కరించాలని వీఆర్‌ఏలు కోరారు. లేనిపక్షంలో ఆందోళనను మరింత ఉధృతం చేసి పెద్దఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

# పురం మున్సిపాలిటీలో 52 వార్డులకు రిజర్వేషన్లు ఖరారు

**- బీసీలకు 20 వార్డులు.. - మహిళలకు మొత్తం 27 స్థానాలు**

**- అభ్యర్థుల ఎంపికపై రాజకీయ పార్టీల దృష్టి**




**హిందూపురం (మనం న్యూస్) అక్టోబర్ 13:** హిందూపురం మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి కీలక ఘట్టం పూర్తయింది. మున్సిపాలిటీలోని మొత్తం 52 వార్డులకు రిజర్వేషన్లు ఖరారయ్యాయి. అక్టోబర్ 13, 2026 నాటి గెజిట్ ప్రకారం ఎస్టీ, ఎస్సీ, బీసీ, మహిళా జనరల్, అన్‌రిజర్వ్ జనరల్ కేటగిరీల వారీగా వార్డులను కేటాయించారు.

**ఎస్టీకి ఒక వార్డు:** ఎస్టీ కేటగిరీకి ఒక వార్డు రిజర్వ్ కాగా, 32వ వార్డును ఎస్టీ మహిళకు కేటాయించారు.

**ఎస్సీలకు ఐదు వార్డులు:** ఎస్సీ కేటగిరీకి మొత్తం ఐదు వార్డులు రిజర్వ్ అయ్యాయి. ఇందులో 30, 40 వార్డులను ఎస్సీ మహిళలకు, 2, 38, 41 వార్డులను ఎస్సీ జనరల్‌కు కేటాయించారు.

**బీసీలకు అత్యధికంగా 20 వార్డులు:** బీసీ కేటగిరీకి అత్యధికంగా 20 వార్డులు రిజర్వ్ అయ్యాయి. బీసీ మహిళలకు 3, 7, 11, 14, 18, 19, 23, 36, 42, 43 వార్డులు కేటాయించారు. బీసీ జనరల్‌కు 1, 6, 9, 10, 46, 47, 48, 49, 50, 51 వార్డులు రిజర్వ్ అయ్యాయి.

**మహిళా జనరల్‌కు 14 వార్డులు:** మహిళా జనరల్ కేటగిరీకి 13, 16, 17, 21, 22, 26, 28, 31, 33, 34, 35, 37, 45, 52 వార్డులను కేటాయించారు.

**అన్‌రిజర్వ్ జనరల్‌కు 12 వార్డులు:** అన్‌రిజర్వ్ జనరల్ కేటగిరీలో 4, 5, 8, 12, 15, 20, 24, 25, 27, 29, 39, 44 వార్డులు ఉన్నాయి.

**మహిళలకు 27 స్థానాలు:** మొత్తం రిజర్వేషన్లను పరిశీలిస్తే ఎస్టీకి ఒకటి, ఎస్సీలకు ఐదు, బీసీలకు 20, మహిళా జనరల్‌కు 14, అన్‌రిజర్వ్ జనరల్‌కు 12 వార్డులు కేటాయించారు. మహిళలకు ప్రత్యేకంగా కేటాయించిన స్థానాల్లో ఎస్టీ మహిళకు ఒకటి, ఎస్సీ మహిళలకు రెండు, బీసీ మహిళలకు 10, మహిళా జనరల్‌కు 14 వార్డులు ఉన్నాయి. దీంతో మొత్తం 27 వార్డులు మహిళలకు దక్కాయి.

**ఇక అభ్యర్థుల ఎంపికపైనే దృష్టి:** 52 వార్డులకు రిజర్వేషన్లు ఖరారు కావడంతో హిందూపురం మున్సిపల్ రాజకీయాలు వేడెక్కనున్నాయి. రిజర్వేషన్లకు అనుగుణంగా ప్రధాన రాజకీయ పార్టీలు అభ్యర్థుల ఎంపికపై దృష్టి సారించనున్నాయి. ఆయా వార్డుల్లో టికెట్ ఆశిస్తున్న నేతల్లో ఎవరికి అవకాశం దక్కుతుందన్న అంశంపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది.

# 60మంది ఎస్సీ ఎస్టీ రైతులకు ట్రాన్స్‌ఫార్మర్లు పంపిణీ

**- ఎమ్మెల్యే ఎంఎస్ రాజు మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి**

**మడకశిర, అక్టోబర్ 13,మనంన్యూస్:** మడకశిర నియోజకవర్గశీ లోని 60 మంది ఎస్సీ,ఎస్టీ రైతులకు విద్యుత్ ట్రాన్ ఫార్మర్లను మంగళ వారం పంపిణీ చేసినట్లునట్లు ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామిలు తెలిపారు. మడకశిర పట్టణంలోని విద్యుత్ సబ్ స్టేషన్ ఆవరణంలో ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ, రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యుడు డాక్టర్ డి. శ్రీనివాస్ మూర్తి, రాష్ట్ర కుంచిటి వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ ఎన్. లక్ష్మీనారాయణ తదితరులు కలసి ఎస్సీ, ఎస్టీ రైతులకు విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీలకు మేలు చేకూర్చేలా ప్రభుత్వం





కొత్తగా విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లను మంజూరు చేయడం జరిగిందన్నారు.కావున ఎస్సీ, ఎస్టీ రైతులు విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లను సద్వినియోగం చేసుకుని లబ్ది పొందాల్సిందిగా అయన కోరారు.రైతుల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. వ్యవసాయ రంగానికి నిరంతరం విద్యుత్ అందించడమే లక్ష్యంగా రైతులకు ట్రాన్స్ ఫార్మర్లను పంపిణీ చేసినట్లు అయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ బిఎస్ గురుమూర్తి, డైరెక్టర్ రామకృష్ణ, మాజీ జెడ్పీటీసీ ఉమేష్, అన్ని మండలాల టిడిపి కన్వీనర్లు, సింగిల్ విండో అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కూటమి కుటుంబ సభ్యులు,లబ్ధిదారులైన ఎస్సీ, ఎస్టీ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో వైభవంగా బ్రహ్మోత్సవాలు

**- దసరా నవరాత్రుల్లో ప్రతిరోజూ ప్రత్యేక పూజలు, పుష్పాలంకరణలు**



**కనేకల్, అక్టోబర్ 13, మనం న్యూస్:** మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో వెలసిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో దసరా నవరాత్రుల సందర్భంగా బ్రహ్మోత్సవాలను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహిస్తున్నారు. ప్రతిరోజూ స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహిస్తూ భక్తులకు ఆధ్యాత్మిక వాతావరణాన్ని కల్పిస్తున్నారు.ఉదయం స్వామివారికి అభిషేకం నిర్వహించి, ధూపదీప నైవేద్యాలు సమర్పిస్తున్నారు. అనంతరం వివిధ రకాల పుష్పాలతో స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేస్తున్నారు. దసరా నవరాత్రుల్లో ప్రతిరోజూ ఒక్కో ప్రత్యేక అలంకరణతో స్వామివారిని దర్శనమిచ్చేలా ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. స్వామివారి అలంకరణ కోసం ప్రత్యేకంగా పుష్పాలను తెప్పించి, వివిధ రకాల పూలతో సుందరంగా అలంకరిస్తున్నట్లు పేర్కొన్నారు.పూజల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేస్తున్నారు. సాయంత్రం వేళల్లో స్వామివారికి ప్రత్యేక హారతులు నిర్వహించడంతోపాటు, భక్తుల ఆధ్వర్యంలో స్వామి నామస్మరణ, పారాయణ కార్యక్రమాలు చేపడుతున్నారు. స్వామివారి పేరిట అభిషేకాలు చేయించుకున్న భక్తులకు ప్రత్యేక తీర్థప్రసాదాలు అందజేస్తున్నారు.దసరా నవరాత్రుల సందర్భంగా ప్రతిరోజూ ప్రత్యేక కార్యక్రమాలతో బ్రహ్మోత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు.



# కనేకల్‌లో వైభవంగా మారెమ్మ దేవి జాతర

**శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రత్యేక పూజలు.. భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు**

**కనేకల్, అక్టోబర్ 13, మనం న్యూస్:** కనేకల్ మండల కేంద్రంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శ్రీ మారెమ్మ దేవి జాతరను మంగళవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి వెనుక భాగంలో ఉన్న శ్రీ మారెమ్మ దేవి ఆలయంతో పాటు, బస్టాండ్ సమీపంలోని శ్రీ కాలభైరవ సందులో కొలువైన అమ్మవారికి ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.మంగళవారం తెల్లవారుజామున బ్రహ్మముహూర్తంలో అమ్మవారికి పవిత్ర గంగాజలాలతో అభిషేకం చేశారు. అనంతరం ధూపదీప నైవేద్యాలతో విశేష పూజలు జరిపారు. వివిధ రకాల పుష్పాలతో అమ్మవారిని సుందరంగా అలంకరించగా, భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారిని దర్శించుకునేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.జాతర సందర్భంగా ఆలయ పరిసరాల్లో భక్తి వాతావరణం నెలకొంది. మహిళలు మేళతాళాలు, కుంభాలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం భక్తులు అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి, తీర్థప్రసాదాలను స్వీకరించారు.మంగళవారం అమ్మవారికి అత్యంత ప్రీతికరమైన రోజు కావడంతో ప్రత్యేక పూజలు, జాతర కార్యక్రమాలను వైభవంగా నిర్వహించినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ వేడుకల్లో వందలాది మంది భక్తులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.

# సొసైటీ బ్యాంకుకు స్థలం కేటాయించండి



**బత్తలపల్లి, అక్టోబర్ 13 మనం న్యూస్ :** ఆర్డీటి సంస్థ ఆధ్వర్యంలో నడుస్తున్న సొసైటీ బ్యాంకుకు స్థలం కేటాయించాలని బ్యాంకు సభ్యులు తహసీల్దార్ కోడెకండ్ల ఈశ్వర్ ప్రసాద్ కు వినతి పత్రం అందించారు. మంగళవారం స్థానిక ఏటీఎం నల్లపరెడ్డి, ఎస్టీఎల్ వెంకటేష్ , బ్యాంకు సభ్యులు పాల్గొని తహసీల్దారును కలిశారు. వారు మాట్లాడుతూ బత్తలపల్లిలో బ్యాంకును అద్దె గదులో నిర్వహిస్తున్నామని వాటి వల్ల ఇబ్బందులు కలుగుతున్నాయన్నారు. ప్రభుత్వం మాకు కావాల్సిన స్థలాన్ని కేటాయిస్తే మేమే భవనం నిర్మించుకుంటామని త్వరగతిన స్థలం కేటాయించాలన్నారు. వీటివల్ల మండలంలోని మహిళలందరికీ ఎంతో ఉపయోగం కలుగుతుందన్నారు ప్రభుత్వం చొరవ తీసుకొని అనుకూలమైన స్థలాన్ని కేటాయించాలని కోరారు.

# విద్యార్థులుకు దాహార్తిని తీర్చిన మానవతావాధి అమిలినేని

**- ఎమ్మెల్యే అమిలినేని, చొరవతో పైప్ లైన్ ద్వారా నీరు సరఫరా.**

**-ఎమ్మెల్యే సేవలును ప్రశంసించిన ప్రాదానో పాద్యాయులు.**

**కుందుర్పి, అక్టోబర్ 13 మనం న్యూస్. :** మూడు విద్యాలయాలులో తీవ్ర తాగునీటి ఇబ్బందులు పడుతున్నారు.ఈక్రమంలోనే స్థానిక ఎమ్మెల్యే గొప్ప మానవతావాది సురేంద్రబాబు అని ఆపాఠశాల ప్రధానో పాధ్యాయుడు పేర్కొన్నారు. కుందుర్పిలో వెలసిన మహాత్మా జ్యోతిరావు పూలే బా గురుకుల బాలుర విద్యాలయంలోను కళాశాల,వున్నత పాఠశాల లోను గత కొంత కాలంగా నెలకొన్న తీవ్ర నీటి సమస్యకు ఎమ్మెల్యే అమిలినేని, సురేంద్రబాబు చొరవతో నీటిసమస్యకు ఎట్టకేలకు చెక్ పెట్టారు. మంగళ వారం ఆ గురుకుల పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆశ్రత్వలి నీటి సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, వెంటనే స్పందించిన ఎమ్మెల్యే కేవలం నెల రోజుల వ్యవధిలోనే శ్రీరాంరెడ్డి నీటి పైప్ లైన్ ద్వారా పాఠశాలకు నీటిని సరఫరా చేసేలా తీసుకు వచ్చారు. దీంతో పాఠశాలలో నీటి సమస్య తీరి విద్యార్థులకు ఉపశమనం కలిగింది. అంతే కాకుండా గత మూడు నెలలుగా ట్యాంకర్ల ద్వారా నీటిని అందించిన అధికారులకు పాఠశాల యాజమాన్యంకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సమస్య పరిష్కారానికి సహకరించిన కుందుర్పి గ్రామ పెద్దలు, నాయకులు, అధికారులకు, ముఖ్యంగా చొరవ తీసుకున్న ఎమ్మెల్యే అమిలినేని ,సురేంద్ర బాబు వారికి ,పాఠశాల తరపున ప్రధానోపాధ్యాయులు హృదయపూర్వక ధన్య వాదాలు తెలియజేశారు. తమ పాఠశాలలో నెలకొన్న నీటి ఎద్దడిని పత్రికలులో అధికారులు ఎమ్మెల్యే దృష్టి కి చీకటిలో ఉన్న నీటి సమస్య గురించి వెలుగులో తీసుకొచ్చి సమస్యకు మార్గం చూపినందుకు పాత్రికేయులకు ప్రత్యేక కృతజ్ఞతలును ఆయన తెలిపారు. దింతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, గురుకుల విద్యాలయంలో తాగునీటి ఎద్దడిలేకుండా కుందుర్పిలో ఎమ్మెల్యే ఎమ్మెల్యే పర్యటించే లోగా నీటి సమస్య పరిష్కారానికి శాశ్వతంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఆ శాసనసభ్యులు అమిలినేని విద్యాలయం అధికారులకు ఇచ్చిన హామీ మేరకు ఆచరణలో హామీని నెరవేర్చినందుకు ఉన్నత పాఠశాల, కళాశాల ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# రొమ్ము క్యాన్సర్‌ను ముందుగానే గుర్తిస్తే ముప్పును తగ్గించవచ్చు!

**- 40 ఏళ్లు దాటిన మహిళలు మరింత అప్రమత్తంగా ఉండాలి**

**- రొమ్ములో గడ్డలు, చనుమొనల్లో మార్పులు కనిపిస్తే నిర్లక్ష్యం చేయొద్దు**

**- కిమ్స్ సవీర డాక్టర్. పి. వెంకట సింహా**



**అనంతపురం, అక్టోబర్ 13, మనం న్యూస్ :** మహిళల ఆరోగ్యానికి రొమ్ము క్యాన్సర్ తీవ్రమైన సవాలుగా మారుతోంది. అయితే వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించి, సరైన చికిత్స తీసుకుంటే మెరుగైన ఫలితాలు సాధించే అవకాశం ఉంటుంది. రొమ్ములో చిన్న గడ్డ కనిపించినా, నొప్పి లేకపోయినా నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలని నిపుణులు సూచిస్తున్నారు. ముఖ్యంగా మహిళలు తమ ఆరోగ్యంపై అవగాహన పెంచుకోవడంతో పాటు, వయసు, కుటుంబ చరిత్ర, వ్యక్తిగత ఆరోగ్య పరిస్థితులను బట్టి అవస రమైన వైద్య పరీక్షలు చేయించుకోవడం ఎంతో ముఖ్యం.

అన్ని వయసుల మహిళల్లోనూ వచ్చే అవకాశం... రొమ్ము క్యాన్సర్ సాధారణంగా మధ్యవయసు, వృద్ధాప్య మహిళల్లో ఎక్కువగా గుర్తించినప్పటికీ, యువతుల్లోనూ వచ్చే అవకాశం ఉంది. ముఖ్యంగా 40 ఏళ్లు దాటిన మహిళలు వైద్యుల సూచనల మేరకు స్క్రీనింగ్ పరీక్షలు చేయి ంచుకోవాలి. అయితే ఈ వయసు దాటిన వారికే ఈ వ్యాధి వస్తుందని భావించకూడదు. చిన్న వయసులోనూ రొమ్ములో అసాధారణ మార్పులు కనిపిస్తే వెంటనే వైద్య పరీక్షలు చేయించుకోవాలి.

ఈ లక్షణాలు కనిపిస్తే అప్రమత్తం కావాలి... రొమ్ములో కొత్తగా గడ్డ ఏర్పడటం, చంకలో గడ్డలు కనిపించడం, రొమ్ము పరిమాణం లేదా ఆకృతిలో మార్పులు రావడం, చర్మం ముడతలు పడటం లేదా నారింజ తొక్కలా మారడం, చనుమొన లోపలికి తిరగడం, చనుమొన నుంచి రక్తం లేదా ఇతర ద్రవాలు రావడం వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయకూడదు. రొమ్ములో నొప్పి ఉందా లేదా అన్నదానితో మాత్రమే క్యాన్సర్‌ను నిర్ధారించలేము. గడ్డలు కనిపించిన ప్రతిసారీ అవి క్యాన్సర్ అని భావించాల్సిన అవసరం కూడా లేదు. వైద్య పరీక్షల ద్వారా మాత్రమే సమస్యను నిర్ధారించవచ్చు.

కారణాలు ఏమిటి?రొమ్ము క్యాన్సర్‌కు ఒకే ఒక్క కారణం ఉండదు. వయసు పెరగడం, కుటుంబంలో రొమ్ము లేదా అండాశయ క్యాన్సర్ చరిత్ర ఉండటం, కొన్ని జన్యుపరమైన మార్పులు, అధిక బరువు, శారీరక శ్రమ లేకపోవడం, మద్యం సేవించడం, హార్మోన్లకు సంబంధించిన కొన్ని అంశాలు వ్యాధి ముప్పుతో సంబంధం కలిగి ఉండవచ్చు. అయితే ఎలాంటి ప్రమాద కారకాలు లేని మహిళల్లోనూ రొమ్ము క్యాన్సర్ రావచ్చు. కుటుంబంలో ఎవరికీ ఈ వ్యాధి లేకపోయినా అప్రమత్తంగా ఉండాలి.

పరీక్షలతో ముందస్తు గుర్తింపు...రొమ్ములో అనుమానాస్పద మార్పులు కనిపిస్తే వైద్యులు క్లినికల్ బ్రెస్ట్ ఎగ్జామినేషన్, వయసు మరియు లక్షణాలను బట్టి అల్ట్రాసౌండ్, మామోగ్రఫీ వంటి పరీక్షలను సూచించవచ్చు. అవసరమైతే బయాప్సీ ద్వారా క్యాన్సర్ ఉందో లేదో నిర్ధారిస్తారు. లక్షణాలు లేని మహిళల్లో స్క్రీనింగ్ ఎప్పుడు ప్రారంభించాలి, ఎంత వ్యవధిలో చేయించుకోవాలి అనే విషయాలను వ్యక్తిగత ప్రమాద స్థాయిని బట్టి వైద్యులతో చర్చించాలి.

ఆరోగ్యకరమైన జీవనశైలి అవసరం...క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, ఆరోగ్యకంమైన బరువును కొనసాగించడం, సమతుల ఆహారం తీసుకోవడం, మద్యపానానికి దూరంగా ఉండటం వంటి అలవాట్లు రొమ్ము క్యాన్సర్ ముప్పును తగ్గించడంలో సహాయపడవచ్చు. మహిళలు తమ రొమ్ముల్లో సాధారణంగా ఉండే మార్పుల గురించి అవగాహన కలిగి ఉండాలి. ఏదైనా కొత్త మార్పు కనిపించినప్పుడు వైద్యులను సంప్రదించాలి. రొమ్ము క్యాన్సర్ నిర్ధారణ అయినా భయపడకుండా, వ్యాధి దశకు అనుగుణంగా అందుబాటులో ఉన్న చికిత్సలను సకాలంలో ప్రారంభించాలి. రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన, ముందస్తు గుర్తింపు, సకాలంలో చికిత్స మహిళల ప్రాణాలను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తాయి. ఆరోగ్యంపై నిర్లక్ష్యం వద్దు.. అనుమానం వస్తే ఆలస్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలి.

# సేవా మార్గంలో మున్నా.. సర్పంచ్‌గా వస్తే గ్రామాభివృద్ధికి కొత్త బాట!

**- అనాథలకు అన్నదానం.. వృద్ధులకు అండగా నిలుస్తున్న యువకుడు**

**- ఉద్దేహాల్‌లో మున్నా సేవలపై గ్రామస్థులు, అభిమానుల్లో చర్చ**




**బొమ్మనహాల్, అక్టోబరు 13 మనంన్యూస్:** సమాజ సేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న యువతకు ప్రజా జీవితంలో అవకాశం కల్పిస్తే గ్రామాల అభివృద్ధికి మరింత దోహదపడుతుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు చేరువవుతున్న యువకులు గ్రామ పాలనలో భాగస్వాములైతే పేదలు, వృద్ధులు, నిరుపేద కుటుంబాల సమస్యలపై మరింత దృష్టి సారించే అవకాశం ఉంటుందని పలువురు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. బొమ్మనహాల్ మండలం ఉద్దేహాల్ గ్రామానికి చెందిన మున్నా పేరు ప్రస్తుతం ఈ నేపథ్యంలో స్థానికంగా చర్చకు వస్తోంది. మున్నా అనేక అనాథాశ్రమాలు, ఆలయాల వద్ద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ తనకు చేతనైనంత మేరకు ఆహారం అందించడం, వృద్ధులకు సహాయం చేయడం, అనాథలు, పేదలకు ఆర్థికంగా అండగా నిలవడం వంటి కార్యక్రమాలు చేపడుతున్నట్లు స్థానికులు, అభిమానులు చెబుతున్నారు. ఆర్థిక స్థోమతకు మించి కాకుండా తన వంతు సహాయం చేయాలనే ఆలోచనతో ముందుకు సాగుతున్న యువకుడిగా ఆయనను పలువురు అభివర్ణిస్తున్నారు. ఈ సేవా కార్యక్రమాలే ఆయనకు గ్రామంలోనే కాకుండా సామాజిక మాధ్యమాల్లోనూ గుర్తింపు తీసుకొచ్చాయని అభిమానులు పేర్కొంటున్నారు.

**సేవా కార్యక్రమాల నుంచి ప్రజా సేవ వైపు**

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో మున్నా వంటి సేవాభావం కలిగిన యువకులు గ్రామ పంచాయతీ పాలనలోకి వస్తే ఎలా ఉంటుందనే చర్చ ఉద్దేహాల్‌లో మొదలైనట్లు తెలుస్తోంది. మున్నా సర్పంచ్‌గా పోటీ చేస్తే గ్రామాభివృద్ధికి కృషి చేసే అవకాశం ఉంటుందని కొందరు గ్రామస్థులు, అభిమానులు, తోటి కార్యకర్తలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. అయితే ఆయన ఎన్నికల్లో పోటీ చేస్తారా? అన్నది అధికారికంగా స్పష్టత రావాల్సి ఉంది.

గ్రామానికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన, తాగునీటి సమస్యల పరిష్కారం, పారిశుద్ధ్య నిర్వహణ, వీధి దీపాల ఏర్పాటు, అంతర్గత రహదారుల అభివృద్ధి, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా చూడటం వంటి అంశాలపై గ్రామ పాలకులు ప్రత్యేక శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉంది. అదే సమయంలో పేదలు, వృద్ధులు, అనాథలు, నిరుపేద కుటుంబాలకు అవసరమైన సహాయం అందేలా గ్రామస్థాయిలో సమన్వయం పెంచాలనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. వ్యక్తిగత సేవకు తోడు గ్రామాభివృద్ధిపై దృష్టి పెట్టాలనే ఆకాంక్ష వ్యక్తిగతంగా సేవ చేయడం ఒక ఎత్తయితే, గ్రామ పంచాయతీ బాధ్యతలు చేపట్టి గ్రామంలోని అన్ని వర్గాల ప్రజలకు సమానంగా సేవలందించడం మరో ఎత్తు. గ్రామాభివృద్ధికి నిధుల వినియోగంలో పారదర్శకత, ప్రజల సమస్యలపై నిరంతర స్పందన, గ్రామసభల నిర్వహణ, ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి పనుల ఎంపిక కీలకమని పలువురు అభిప్రాయపడుతున్నారు. సేవా కార్యక్రమాల్లో చూపుతున్న చొరవను భవిష్యత్తులో గ్రామాభివృద్ధికి కూడా మళ్లిస్తే ప్రజలకు మేలు జరిగే అవకాశం ఉంటుందని వారు ఆశిస్తున్నారు.మున్నా సేవలపై సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న చర్చ నేపథ్యంలో స్థానికంగా సమాచారం సేకరించినప్పుడు, ఆయన రాజకీయాల్లోకి వచ్చి సర్పంచ్‌గా పోటీ చేస్తే బాగుంటుందనే అభిప్రాయాన్ని కొందరు అభిమానులు, కార్యకర్తలు వ్యక్తం చేస్తున్నట్లు తెలిసింది. అయితే గ్రామ ప్రజలందరి అభిప్రాయాలు, మున్నా రాజకీయ నిర్ణయం, ఆయన భవిష్యత్తు కార్యాచరణపై మరింత స్పష్టత రావాల్సి ఉంది.ప్రజాసేవ పట్ల ఆసక్తి ఉన్న యువతకు గ్రామస్థాయిలో నాయకత్వ అవకాశాలు లభిస్తే గ్రామ సమస్యలను గుర్తించి పరిష్కార దిశగా కృషి చేయడానికి మార్గం ఏర్పడుతుంది. ఉద్దేహాల్‌లో మున్నా పేరు చర్చకు రావడం కూడా సేవా కార్యక్రమాల నుంచి ప్రజా జీవితంలోకి యువత రావాలనే ఆకాంక్షకు ప్రతిబింబంగా కనిపిస్తోంది. రానున్న రోజుల్లో ఆయన ఎలాంటి నిర్ణయం తీసుకుంటారు? గ్రామాభివృద్ధికి ఏ విధంగా ముందడుగు వేస్తారు? అన్నది ఆసక్తికరంగా మారింది.

# మీసేవలో నిలిచిన సేవలు.. ప్రజలకు ఇక్కట్లు!

**-తొలగించిన సేవలను తక్షణమే పునరుద్ధరించాలి**

**-మంత్రి ఎస్. సవితమ్మకు మీసేవ నిర్వాహకుల సంక్షేమ సంఘం సభ్యుల వినతి**



**గోరంట్ల అక్టోబర్ 13 మనం న్యూస్:** మీసేవ, ఏపీ సేవ పోర్టళ్ల నుంచి తొలగించిన కీలక సేవలను తక్షణమే పునరుద్ధరించాలని కోరుతూ మీసేవ నిర్వాహకుల సంక్షేమ సంఘం సభ్యులు బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవితమ్మను పెనుకొండ పట్టణంలోని ఆమె కార్యాలయంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాల పునర్జారీ, పట్టాదారు పాసుపుస్తకాల పునర్ముద్రణ సేవలను తిరిగి అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ఈ సందర్భంగా సంఘం సభ్యులు మాట్లాడుతూ.. ప్రభుత్వ సేవలను ప్రజలకు చేరువ చేయడంలో మీసేవ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో స్మార్ట్‌ఫోన్లు, ఇంటర్నెట్ సదుపాయాలు లేని సామాన్యులు, నిరక్షరాస్యులు, వృద్ధులు వివిధ ధ్రువీకరణ పత్రాల కోసం మీసేవ కేంద్రాలపైనే ఆధారపడుతున్నారని పేర్కొన్నారు. ఇలాంటి కీలక సేవలను పోర్టళ్ల నుంచి తొలగించడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాల పునర్జారీ, పట్టాదారు పాసుపుస్తకాల పునర్ముద్రణతో పాటు వాటర్ ట్యాక్స్ చెల్లింపులు, జనన, మరణ ధ్రువీకరణ పత్రాలకు సంబంధించిన సేవలను కూడా తిరిగి ప్రారంభించాలని కోరారు. ఆన్‌లైన్ సేవలపై అవగాహన లేని ప్రజలు ఇతర మార్గాల్లో సేవలు పొందే ప్రయత్నంలో సైబర్ మోసాలకు గురయ్యే ప్రమాదం ఉందని తెలిపారు. మరోవైపు, ఈ సేవలు నిలిచిపోవడంతో మీసేవ కేంద్రాల ఆదాయంపై తీవ్ర ప్రభావం పడుతోందని, వాటిపై ఆధారపడి జీవిస్తున్న నిర్వాహకుల కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని సభ్యులు వివరించారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు సులభంగా అందడంతో పాటు నిర్వాహకుల జీవనోపాధి దెబ్బతినకుండా ఉండాలంటే తొలగించిన సేవలను వెంటనే పునరుద్ధరించాలని కోరారు. ఈ సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి, సంబంధిత అధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకోవాలని మంత్రి సవితమ్మకు విజ్ఞప్తి చేసినట్లు సంఘం సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మీసేవ నిర్వాహకుల సంక్షేమ సంఘం సభ్యులు ఆనంద్, చాంద్ భాషా, ఖాసిం, చందు రెడ్డి, సమీవుల్లా, జయలక్ష్మీనారాయణ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ మేయర్ అభ్యర్థిగా వడ్డెర్లకు అవకాశం కల్పించాలి

**- వడ్డే మనోజ్ జిల్లా అధ్యక్షులు అనంత కి విజ్ఞప్తి**



**అనంతపురం, అక్టోబర్ 13, మనంన్యూస్ :** అనంతపురం నగర మేయర్ అభ్యర్థిగా వడ్డెర కులస్తులకు అవకాశం కల్పించాలని వడ్డే మనోజ్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డిని కోరారు. మేయర్ అభ్యర్థిత్వానికి తన పేరును పరిశీలించాలని కోరుతూ మంగళవారం ఆయనను కలిసి తన బయోడేటాను అందజేశారు. అనంతపురం నగర మేయర్ అభ్యర్థి ఎంపికలో వడ్డెర్ల సామాజిక వర్గానికి ప్రాతినిధ్యం కల్పించాలని వడ్డే మనోజ్ విజ్ఞప్తి చేశారు. ఆ వర్గానికి తగిన ప్రాధాన్యత ఇస్తూ మేయర్ అభ్యర్థిత్వం విషయంలో తనకు అవకాశం కల్పించాలని పార్టీ జిల్లా అధ్యక్షుడికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా తన వ్యక్తిగత వివరాలు, బయోడేటాను అనంత వెంకటరామిరెడ్డికి సమర్పించి, రానున్న మేయర్ అభ్యర్థి ఎంపికలో తన అభ్యర్థిత్వాన్ని పరిగణనలోకి తీసుకోవాలని కోరారు.



# జనసేనతోనే యువతకు రాజకీయ భవిష్యత్తు

**-లేపాక్షి దుర్గమ్మ సాక్షిగా ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తా: నవీన్ నిచ్చల్**

**లేపాక్షి, అక్టోబర్ 13,మనం న్యూస్:** మోసాలు, అవమానాలతో కార్యకర్తల రాజకీయ భవిష్యత్తును దెబ్బతీసిన వైసీపీ పార్టీని ప్రజలు తరిమికొట్టాలని జనసేన నాయకుడు నవీన్ నిచ్చల్ పిలుపునిచ్చారు. మంగళవారం సాయంత్రం లేపాక్షి బస్టాండ్ ఆవరణలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వందలాది మంది ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలకు జనసేన కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నవీన్ నిచ్చల్ మాట్లాడుతూ.. జనసేనలో చేరిన ప్రతి కార్యకర్తకు రాజకీయంగా తగిన అవకాశాలు కల్పిస్తామని, లేపాక్షి దుర్గమ్మ సాక్షిగా ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తానని అన్నారు. తనపై అవినీతి ఆరోపణలు నిరూపిస్తే వారి పాదాలకు నమస్కరిస్తానని పేర్కొన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి సమష్టిగా కృషి చేస్తామని తెలిపారు. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ చొరవతో హిందూపురం నియోజకవర్గం అభివృద్ధి చెందుతోందని ప్రశంసించారు. 2028 నాటికి హిందూపురంలో వైసీపీ కనుమరుగవుతుందని ధీమా వ్యక్తం చేశారు. జనసేన హిందూపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ఆకుల ఉమేష్ మాట్లాడుతూ.. స్థానిక ఎన్నికల్లో జనసేనతో పాటు కూటమి అభ్యర్థులను గెలిపించుకోవాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కొల్లకుంట శేఖర్, బాలాజీ గౌడ్, లోకేష్, మల్లికార్జున, త్రినేత్ర, నరేష్, చంద్ర, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అగళి మండలంలో హార్టికల్చర్ వారోత్సవాలు

**- గ్లోబల్ హార్టికల్చర్ హబ్ రాయలసీమ రైజింగ్ సమగ్ర ఉద్యాన అభివృద్ధి ప్రాజెక్టుపై అవగాహన**

**- అగళి మండల వ్యవసాయ శాఖ అధికారి నాగరాజు**



**అగళి, అక్టోబర్ 13,మనంన్యూస్:** అగళి మండలం, పంచాయతీ, గ్యారగొండనహల్లిలో మంగళవారం గ్లోబల్ హార్టికల్చర్ హబ్ రాయలసీమ రైజింగ్ సమగ్ర ఉద్యాన అభివృద్ధి ప్రాజెక్టు పై రైతులకు అవగాహన వారోత్సవాలను ఘనంగా నిర్వహించినట్లు అగళి ఏఓ నాగరాజు తెలిపారు. నరసంబూది రైతు సేవా కేంద్రం పరిధిలోని గ్యారగొండన హల్లి గ్రామంలో ఉద్యాన వారోత్సవాలు నిర్వహించడం జరిగిందన్నారు. ఉద్యాన రంగ అభివృద్ధి, రైతుల అవసరాలకు అనుగుణంగా ప్రణాళికల రూపకల్పనే లక్ష్యంగా అక్టోబర్ 12 నుంచి 17వ తేదీ వరకు గ్లోబల్ హార్టికల్చర్ హబ్ వారోత్సవాలు నిర్వహించనున్నట్లు వ్యవసాయ అధికారి నాగరాజు తెలిపారు. ఉద్యాన రైతులు తమకు అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలు, సాగు సౌకర్యాలు, సాంకేతిక సహాయం వివరాలను సంబంధిత రైతు సేవా కేంద్రాల్లో నమోదు చేసుకోవాలన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు అక్టోబర్ 2న ప్రారంభించిన 'గ్లోబల్ హార్టికల్చర్ హబ్ రాయలసీమ రైజింగ్' సమగ్ర ఉద్యాన అభివృద్ధి ప్రాజెక్టు ద్వారా రూ. లక్ష కోట్ల పెట్టుబడులతో ఉద్యాన రంగాన్ని అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు అయన తెలిపారు. ఈ క్రమంలో ఉద్యాన పంటల విస్తీర్ణం పెంచడం, ఆధునిక సాగు పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించడం, పంటల ఉత్పాదకతను పెంచడం, రైతుల ఆదాయాన్ని మెరుగుపరచడంపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు ఏఓ తెలిపారు. వారోత్సవాల్లో భాగంగా వ్యవసాయ క్షేత్రాల్లో ఫామ్ పాండ్ల నిర్మాణం, కలుపు నియంత్రణకు వీడ్ మ్యాట్,డ్రిప్పు, స్ప్రింకలర్స్ వినియోగం, కొత్త ఉద్యాన తోటల పెంపకం, ప్యాక్ హౌస్ల ఏర్పాటు, కోల్డ్ స్టోరేజ్ తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించనున్నారు. రైతుల అవసరాలను గుర్తించి, వాటికి అనుగుణంగా ఉద్యాన అభివృద్ధి ప్రణాళికలు రూపొందించేందుకు రైతు సేవా కేంద్రాల్లో నమోదు ప్రక్రియ చేపడుతున్నట్లు అయన వివరించారు.అవసరమైన రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ వివరాలను రైతు సేవ కేంద్రాలలో నమోదు చేసుకోవాలని ఏఓ నాగరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు, రైతు సేవ కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలకు టీడీపీ సమాయత్తం కావాలి...

**మల్కాపురం పంచాయతీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం**



**ధర్మవరం , అక్టోబర్ 13, మనం న్యూస్:** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని ధర్మవరం నియోజకవర్గ క్లస్టర్ ఇన్‌చార్జి మహేష్ చౌదరి పిలుపునిచ్చారు. ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి పరిటాల శ్రీరామ్ ఆదేశాల మేరకు ధర్మవరం రూరల్ మండలం మల్కాపురం పంచాయతీ పరిధిలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మహేష్ చౌదరి మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూడాలని, అర్హులకు పింఛన్లు మంజూరయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉంటూ పార్టీ విజయానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పట్టణ కార్యదర్శి విజయ్ సారథి, తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీది అభివృద్ధి విజన్.. వైసీపీది స్కాంల విజన్!

**- రెండేళ్లలో 193 చెరువులకు నీళ్లందించి పుట్టపర్తి నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేస్తాం**
**- గ్రామాలకు రోడ్లు, వీధి దీపాలు, తాగునీరు కల్పించిన ఘనత చంద్రబాబుదే**
**- మహిళల ఆర్థికాభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం**
**- మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి**



**ఓబుల దేవర చెరువు అక్టోబర్ 13 మనంన్యూస్:** పుట్టపర్తి నియోజకవర్గంలో 193 చెరువులకు నీటిని అందించేలా జీవో తీసుకొచ్చి, ఈ కార్యక్రమానికి పునాది వేసింది తెలుగుదేశం ప్రభుత్వమేనని మాజీ మంత్రి, పుట్టపర్తి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి అన్నారు. రానున్న రెండేళ్లలో 193 చెరువులకు నీళ్లందించి నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు, వీధి దీపాలు, తాగునీటి సదుపాయాలు కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. మంగళవారం ఓడిచెరువు ఐటీఐలో ఆమడగూరు, ఓడిచెరువు, నల్లమాడ మండలాలకు చెందిన మహిళా సంఘాల సభ్యులకు రూ.74.32 కోట్ల మేర ఆర్థిక సహాయం పంపిణీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. అనంతరం మూడు మండలాల అంగన్‌వాడీ కార్యకర్తలతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో మహిళా సాధికారత, గ్రామీణాభివృద్ధి, తల్లి-బిడ్డల సంక్షేమంపై ప్రసంగించారు. వైసీపీ పాలనలో పుట్టపర్తి నియోజకవర్గ ప్రజలను మభ్యపెట్టి, నీటి విషయంలో మారేడు కాయ పూసిన చరిత్ర శ్రీధర్ రెడ్డిదని డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి విమర్శించారు. కనీసం ఒక గుంతలోనైనా నీటిని నింపిన దాఖలాలు లేవని ఎద్దేవా చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా, అభివృద్ధి పేరుతో ప్రజలను మభ్యపెట్టారని ఆరోపించారు. ప్రజాధనాన్ని ప్రజల అవసరాలకు వినియోగించాల్సిన గత వైసీపీ ప్రభుత్వం, ప్రభుత్వ కార్యాలయాలకు పార్టీ రంగులు వేయడానికి రూ.750 కోట్లు, సర్వే రాళ్ల కోసం రూ.680 కోట్లు, రుషికొండ ప్యాలెస్ నిర్మాణానికి రూ.600 కోట్లకు పైగా ఖర్చు చేసిందని ఆయన విమర్శించారు. మద్యం కుంభకోణంలో రూ.3,000 కోట్ల ప్రజాధనం దుర్వినియోగమైందని ఆరోపించారు. వైసీపీ పాలనలో అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇవ్వకుండా ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని మండిపడ్డారు. తెలుగుదేశం ప్రభుత్వం మాత్రం సాగునీటి ప్రాజెక్టులు, రహదారులు, గ్రామీణ మౌలిక సదుపాయాలు, మహిళా సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. రానున్న రెండేళ్లలో 193 చెరువులకు నీటిని అందించి రైతులకు సాగునీటి భరోసా కల్పించడంతో పాటు, పుట్టపర్తి నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేసేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి, ప్రతి కుటుంబాన్ని అభివృద్ధి పథంలో నడిపించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి అన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే కుటుంబాలు, సమాజం అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు.

ఓడిచెరువు, ఆమడగూరు, నల్లమాడ మండలాల మహిళా సంఘాల సభ్యులకు రూ.74.32 కోట్ల ఆర్థిక సహాయం పంపిణీ చేయడం మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతకు నిదర్శనమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్, అంగన్‌వాడీ, డీఆర్‌డీఏ వెలుగు విభాగాలకు చెందిన డీపీఎం, ఏపీఎం, సీసీలు, సంబంధిత అధికారులు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలు ప్రశాంతంగా జరగాలి.. గొడవలకు పాల్పడితే కఠిన చర్యలు

**- మెచ్చిరి గ్రామంలో పోలీసుల అవగాహన సభ.. పల్లెనిద్ర**



**రాయదుర్గం, అక్టోబరు 13 మనం న్యూస్:** రానున్న పంచాయతీ, మండల పరిషత్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని రాయదుర్గం పట్టణ పోలీసు విభాగ పరిశీలకుడు కె. దేవానంద్ గ్రామస్తులకు సూచించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు రాయదుర్గం పోలీసు విభాగ పరిధిలోని అత్యంత సమస్యాత్మక గ్రామంగా గుర్తించిన మెచ్చిరిలో గ్రామసభ నిర్వహించి ఎన్నికలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం గ్రామంలో పల్లెనిద్ర చేపట్టారు. ఈ సందర్భంగా దేవానంద్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణ విధానం, ఓటు హక్కు వినియోగం, ఎన్నికల సమయంలో పాటించాల్సిన నియమాలపై గ్రామస్తులకు వివరించారు. గత 2024 సాధారణ ఎన్నికల అనంతరం గ్రామంలో హత్య ఘటన చోటుచేసుకోవడంతో మెచ్చిరిని జిల్లాలో అత్యంత సమస్యాత్మక గ్రామంగా గుర్తించినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో రానున్న ఎన్నికల సమయంలో ఎలాంటి గొడవలు, ఘర్షణలకు తావులేకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఎన్నికల సమయంలో గొడవలు, కొట్లాటలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్ట ప్రకారం నేర కేసులు నమోదు చేసి న్యాయస్థానానికి పంపుతామని హెచ్చరించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. నేరాలకు పాల్పడే వారిపై నిఘా ఉంచడంతోపాటు, అవసరమైన సందర్భాల్లో చరిత్ర పత్రాలు తెరిచి ప్రతి నెలా పోలీసు స్టేషన్‌లో పిలిపించి ప్రవర్తనపై కౌన్సెలింగ్ ఇస్తున్నట్లు తెలిపారు. అలాగే, శాంతిభద్రతలకు విఘాతం కలిగించకుండా మంచి ప్రవర్తన కలిగి ఉండేందుకు సంబంధిత అధికారుల సమక్షంలో రూ.2 లక్షల స్వీయ పూచీకత్తుతో బంధపత్రం రాయించే చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా, స్వచ్ఛందంగా తమకు నచ్చిన అభ్యర్థికి ఓటు వేయాలని సూచించారు. వ్యక్తిగత విభేదాలు, రాజకీయ వైరాలు పక్కనపెట్టి గ్రామంలో ప్రశాంత వాతావరణాన్ని కాపాడాలని కోరారు. ఎన్నికలు సజావుగా జరిగేలా పోలీసులకు సహకరించాలని, గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. గ్రామస్తుల మధ్య ఐక్యత, శాంతిభద్రతల పరిరక్షణ, స్వేచ్ఛాయుత ఎన్నికల నిర్వహణ లక్ష్యంగా ఈ అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు పోలీసులు తెలిపారు.

# దసరా సెలవుల్లో తరగతుల నిర్వహణపై చర్యలు తీసుకోవాలి

**- విద్యార్థుల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న ప్రైవేటు పాఠశాలలు**
**- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు బంగి శివ డిమాండ్**

**రాయదుర్గం, అక్టోబరు 13 మనం న్యూస్:** నియోజకవర్గ వ్యాప్తంగా కొన్ని ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు దసరా సెలవుల్లోనూ తరగతులు నిర్వహిస్తూ విద్యార్థుల హక్కులను, విద్యా ప్రమాణాలను ఉల్లంఘిస్తున్నాయని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు బంగి శివ తీవ్రంగా విమర్శించారు. సెలవుల్లో తరగతులు నిర్వహిస్తున్న పాఠశాలలపై విద్యాశాఖ అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బంగి శివ మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రకటించిన దసరా సెలవులు విద్యార్థులకు మానసిక ఉల్లాసం, శారీరక విశ్రాంతి కల్పించడంతోపాటు కుటుంబ సభ్యులతో ఆనందంగా గడిపేందుకు ఉద్దేశించినవని పేర్కొన్నారు. అయితే కొన్ని ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థులను సెలవుల్లోనూ పాఠశాలలకు రప్పించి తరగతులు నిర్వహించడం సరికాదన్నారు. దీనివల్ల విద్యార్థులపై చదువుల ఒత్తిడి పెరిగి వారి ఆరోగ్యం, మానసిక ప్రశాంతత దెబ్బతినే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. నిర్దిష్ట విద్యా ప్రణాళిక ప్రకారం తరగతుల నిర్వహణ, సెలవుల విషయంలో నిబంధనలు పాటించాల్సి ఉన్నప్పటికీ కొన్ని ప్రైవేటు పాఠశాలలు వాటిని పట్టించుకోలేదని ఆరోపించారు. పాఠ్యాంశాలు పూర్తిచేయాలనే పేరుతో విద్యార్థులకు విశ్రాంతి లేకుండా చేస్తున్నాయని విమర్శించారు. ఇంత జరుగుతున్నా విద్యాశాఖ అధికారులు తగిన చర్యలు తీసుకోకపోవడం విచారకరమన్నారు. ముఖ్యంగా స్థానిక మండల విద్యాశాఖ అధికారి-1 ప్రైవేటు పాఠశాలల వ్యవహారంపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. విద్యార్థుల ఆరోగ్యం, శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని దసరా సెలవుల్లో తరగతులు నిర్వహిస్తున్న పాఠశాలలను విద్యాశాఖ ఉన్నతాధికారులు తనిఖీ చేసి, నిబంధనలు ఉల్లంఘించిన యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని బంగి శివ డిమాండ్ చేశారు. అధికారులు స్పందించకపోతే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

# గ్రామాల్లో పోలీసుల పల్లె నిద్ర

**రాయదుర్గం అక్టోబర్ 13 మనం న్యూస్:** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఎన్నికల నియమావళిపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, ఎలాంటి అక్రమాలకు తావులేకుండా గ్రామాల్లో పర్యటిస్తున్నారు. ఇందులో భాగంగా పల్లె నిద్ర కార్యక్రమం ద్వారా ప్రజలతో మమేకమవుతూ ఎన్నికల నిబంధనలను వివరిస్తున్నారు. కళ్యాణదుర్గం ఉప పోలీసు అధికారి ఆధ్వర్యంలో రాయదుర్గం గ్రామీణ వలయ ఇన్‌స్పెక్టర్ వెంకటరమణ, కనేకల్ ఎస్సై నాగమధు పోలీసు సిబ్బందితో కలిసి హనుమాపురం, హనకనహాల్, 43 ఉదేగోళం గ్రామాల్లో పల్లె నిద్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించి, తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా సహకరించాలని పోలీసులు పిలుపునిచ్చారు. ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా ప్రజల్లో అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా పల్లె నిద్ర కార్యక్రమాలను కొనసాగిస్తున్నట్లు తెలిపారు.



# స్థానిక సంస్థల ఎన్నికలలో వైకాపా విజయమే లక్ష్యంగా ముందుకు వెళ్దాం

**- వైకాపా మండల కన్వీనర్ గోల్ల సూరి**



**కళ్యాణదుర్గం అక్టోబర్ 13 మనం న్యూస్ :** స్థానిక సంస్థల ఎన్నికల వేల వైకాపా గెలుపే లక్ష్యంగా పని చేద్దామని కళ్యాణదుర్గం వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం పార్టీ కార్యాలయం నందు మాజీ ఎంపీ నియోజకవర్గ సమన్వయకర్త తలారి రంగయ్య ఆదేశాల మేరకు మండల పార్టీ కన్వీనర్ గోళ్ల సూర్యనారాయణ అధ్యక్షతన స్థానిక సంస్థ ఎన్నికలైనా మున్సిపాలిటీ ఎంపిటిసి జడ్పిటిసి సర్పంచ్ ఎన్నికలలో ప్రతి గ్రామ పంచాయతీలలో ప్రస్తుత కూటమి ప్రభుత్వం చెప్పిన బూటకపు హామీలు అరకొరగా పూర్తిస్థాయిలో అందించలేకపోయారు. వాలంటరీ వ్యవస్థ బెల్ట్ షాపులు మద్యం ఎత్తివేత నిరుద్యోగులకు అరకొర క్యాలెండర్ రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ ఇలా ప్రతి కోణంలోనూ కూటమి ప్రభుత్వం గుర్తిస్తాయిలో ప్రజలను మబ్బు పెట్టింది. కూటమి తెదేపా లోపాలు ఎన్నికలవేళ ప్రజలకు తెలపాలి రానున్న ఎన్నికలలో పార్టీ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ముందుకు సాగి పని చేద్దామని అందుకు తగ్గ కార్యాచరణ విషయలు చర్చించడం జరిగింది.

# ఇంటర్న్‌షిప్‌తో వృత్తి నైపుణ్యాలు

**- కదిరి షోరూమ్‌లలో విద్యార్థుల శిక్షణ పరిశీలన**



**నల్లచెరువు అక్టోబర్ 13 మనం న్యూస్:** వృత్తి విద్యలో భాగంగా ఆటోమోటివ్ ట్రేడ్ అభ్యసిస్తున్న విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ ద్వారా ఆచరణాత్మక నైపుణ్యాలు పెంపొందుతాయని జీసీడీఓ అనిత, వీసీ నరేంద్ర పేర్కొన్నారు. నల్లచెరువు మండలం దేవిరెడ్డిపల్లి ఏపీఎంఎస్ పాఠశాల విద్యార్థులు కదిరిలోని వర్మాస్ ఈవీ, యమహా షోరూమ్‌లలో చేస్తున్న ఇంటర్న్‌షిప్‌ను మంగళవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా శిక్షణ పొందుతున్న 20 మంది విద్యార్థులతో మాట్లాడి, వాహనాల సాంకేతిక అంశాలపై వారి అవగాహనను తెలుసుకున్నారు. ప్రాక్టికల్ నైపుణ్యాలు నేర్చుకుంటున్న విద్యార్థులను అభినందించారు. శిక్షణ అందిస్తున్న వృత్తి విద్య ఉపాధ్యాయురాలు సల్మాను ప్రశంసించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కేఎస్ఎన్ మూర్తి మాట్లాడుతూ.. సెలవుల్లో ఇంటర్న్‌షిప్ చేయడం ద్వారా విద్యార్థులకు ప్రత్యక్ష పని అనుభవం లభిస్తుందన్నారు. కమ్యూనికేషన్ నైపుణ్యాలు, ఆత్మవిశ్వాసం, సమస్యల పరిష్కార సామర్థ్యం పెరుగుతాయని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్తులో ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు.

# రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో ఓడిసి విద్యార్థుల ప్రతిభ

**ఓబుల దేవర చెరువు అక్టోబర్ 13 మనం న్యూస్:** రాష్ట్రస్థాయి వాలీబాల్ ఫుట్బాల్ పోటీలలో ఓబుల దేవర చెరువుమండలంలోని జీవన్ జ్యోతి పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి విజేతులుగా నిలిచారు. విశాఖపట్నం లోని శ్రీ తిరుమల డిఫెన్స్ అకాడమీలో ఈనెల 10 నుంచి 12 వరకు నిర్వహించిన అంతర్ జిల్లా రాష్ట్రస్థాయి క్రీడా పోటీలలో బాలుర విభాగంలో సురేష్ తరుణ్, రాంచరణ్, జగదీష్, వరుణ్, ఎ. రాంచరణ్ వాలీబాల్, ఫుట్‌బాల్ జట్లు రన్నస్ గా నిలిచారు . అదేవిధంగా బాలికల విభాగంలో యమున, టాసమ్మీయ, హారిక, లిఖిత, మేఘన, వర్షిత, లిఖిత, జ్యోతి, మోక్షిత, లు వాలీబాల్, కబడ్డీ జట్లు విజేతలుగా నిలిచి ప్రథమ స్థానాన్ని సాధించిన్నట్లు పాఠశాల కస్పాండెంట్ అమల, హెడ్మాస్టర్ అరుల్ రోజ్ తెలిపారు. ఈ విజయాలు విద్యార్థుల క్రమశిక్షణ, నిరంతర సాధన, జట్టు స్ఫూర్తి, క్రీడల పట్ల అంకితభావానికి నిదర్శనంగా నిలిచాయన్నారు. విద్యార్థులకు చక్కటి శిక్షణ అందించి, వారి ప్రతిభను వెలికితీసిన పీఈటీ కోచ్ షబ్రీన్, విద్యార్థినీ విద్యార్థులకు పాఠశాల సిబ్బంది ఉపాధ్యాయులు అభినందించారు. అలాగే ఆంధ్రప్రదేశ్ కౌన్సిల్ ఫర్ స్పోర్ట్స్ అండ్ ఎడ్యుకేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మనోహర్ రెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి శ రమేష్ నాయక్ కూడా విద్యార్థులను అభినందించారు.



## ధర్మవరం మున్సిపల్ చైర్మన్ పీఠంపై

# కేతిరెడ్డి కుటుంబం కన్ను...!

- వైసీపీ అభ్యర్థిగా వెంకటకృష్ణారెడ్డి బరిలోకి దిగుతారా..?
- అన్‌రిజర్వ్ కావడంతో పట్టణ రాజకీయాల్లో ఆసక్తికర చర్చ..!



ధర్మవరం అక్టోబర్ 13, మనం న్యూస్: ధర్మవరం మున్సిపల్ చైర్మన్ పదవి అన్‌రిజర్వ్ కావడంతో పట్టణ రాజకీయాల్లో కొత్త చర్చకు తెరలేచింది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి సోదరుడు కేతిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి పోటీ చేస్తారా? అన్న అంశం రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. గత సార్వత్రిక ఎన్నికల్లో కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ఓటమి అనంతరం జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఈ నేపథ్యంలో మున్సిపల్ చైర్మన్ పదవికి తమ కుటుంబం నుంచి వెంకటకృష్ణారెడ్డిని బరిలోకి దించే దిశగా సన్నాహాలు జరుగుతున్నాయన్న ప్రచారం పట్టణంలో సాగుతోంది. అయితే దీనిపై ఆ పార్టీ నుంచి ప్రకటన వెలువడాల్సి ఉంది. మరోవైపు, కూటమి పార్టీల మధ్య సమన్వయంపై పట్టణంలో చర్చ జరుగుతోంది. ఈ పరిస్థితుల్లో వైసీపీ తరఫున ఎవరిని బరిలోకి దించుతారు? మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ వ్యూహం ఎలా ఉండబోతోంది? అన్న ప్రశ్నలు రాజకీయ వర్గాల్లో వినిపిస్తున్నాయి. ఇటీవల మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి నాయకులు కార్యకర్తలు సమావేశంలో గతంలో పోటీ చేసిన ప్రజా ప్రతినిధులు తప్పకుండా పోటీ చేయాలని ఆదేశాలు కూడా జారీ చేశారు. కానీ అనూహ్య రీతిలో చైర్మన్ స్థానం ఆన్ రిజర్వ్ కావడంతో రాజకీయ పరిణామాలు ఆసక్తికరంగా చోటుచేసుకున్నాయి. వెంకటకృష్ణారెడ్డి పోటీ చేస్తారా..? మున్సిపల్ చైర్మన్ పీఠం కోసం కేతిరెడ్డి కుటుంబం అడుగులు వేస్తోందా..?అన్నది అధికారిక ప్రకటన వచ్చే వరకు ఉత్కంఠగానే ఉండనుంది. రానున్న రోజుల్లో చోటుచేసుకునే రాజకీయ పరిణామాలు ధర్మవరం మున్సిపల్ ఎన్నికలపై మరింత ఆసక్తిని పెంచే అవకాశం ఉంది.

## డీలర్ల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలి

**అమడగూరు అక్టోబర్ 13 ( మనం న్యూస్ ):**
అమడగూరు అక్టోబర్ రేషన్ పంపిణీలో తీసుకొచ్చిన పిఆర్ కోడ్ నిబంధనల వల్ల మండలంలో రేషన్ డీలర్లు తీవ్రంగా నష్టపోతున్నారని తక్షణమే డీలర్లు న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం మండలంలోని చౌకధాన్యపు , డీలర్లు స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ మారుతి ప్రకాష్ కు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా డీలర్లు మాట్లాడుతూ రేషన్ పంపిణీ ప్రక్రియలో భాగంగా ప్రవేశపెట్టిన పి ఆర్ కోడ్ విధానం వల్ల సాంకేతిక సమస్యలు తలెత్తుతున్నాయని, సరుకులు తూకంలో వ్యత్యాసాలు వల్ల డీలర్లు తీవ్ర నష్టాలు చెవి చూస్తున్నారని వారు ఆందోళన వ్యక్తం చేశారు అలాగే గిడ్డంగుల నుండి చౌక దుకాణాలకు సరుకులు,చేరే కార్యక్రమంలో తుకల్లో జరిగే లోటుపాట్లకు డీలర్లను బాధ్యులను చేయ్యడం సరి కాదన్నారు అలాగే సర్వర్ సమస్య కారణంగా రేషన్ పంపిణీలో కొంత మేర ఆలస్యం జరుగుతుందని దాంతో ప్రజలు నుంచి ఒత్తిళ్ళు ఎదుర్కొని రేషన్ పంపిణీ చేస్తున్నామని సర్వర్ సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు పి ఆర్ కోడ్ నిబంధనలలో మార్పులు చేసి లేదా రద్దు చేయాలన్నారు పెరిగిన నిత్యవసర సరుకుల ధరలకు అనుగుణంగా రేషన్ డీలర్లకు కమిషన్ పెంచాలని డీలర్లకు కోరారు ప్రభుత్వం నుంచి రావలసిన పాత కమిషన్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి అన్నారు కింటకు తరుగు మినహాయించి ఖచ్చితమైన తూకాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు అనంతరం పలు డిమాండ్లను కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్ మారుతి ప్రకాష్ కు అందజేశారు ఈ కార్యక్రమంలో మండల డీలర్లు పాల్గొన్నారు.

## ఖరీఫ్ పంటలో కర్షకునికి కన్నీరే

- ఎండుతున్న పంటలు పశుగ్రాసం కూడా దొరకని వైనం
- పెట్టుబడి కూడా రాదని ఏ కరువు పెడుతున్న రైతులు



**ఆత్మకూరు అక్టోబర్ 13 మనం న్యూస్:**
ఈ ఏడాది వర్షాలు లేక ఖరీఫ్ పంట లో కర్షకునికి కన్నీరు మిగిలిలా ఉంది మండలంలో ఖరీఫ్ సీజన్లో వేరుశనగ కంది ఆముదం పప్పు శనగ తో పాటు పలు ప్రత్యామ్నాయ పంటలు ఉలవ అలసంద పెసరు వంటి పంటలు సాగు చేశారు సాగు చేసినప్పటి నుండి వర్షాలు అరకొరుగా కురుస్తుండడంతో ఫైర్ లు ఆశాజనకంగా లేవు వివిధ రోగాల బారిన పడ్డాయి అంతేకాకుండా అధిక ఉష్ణోగ్రత ఉండడంతో ఎండుతున్నాయి పూతలు రాలిపోయి మొక్కలు మో డు బారుతున్నాయి పంట దిగుబడి ఏమాత్రం రాదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు వ్యయ ప్రయాసలు పడి లక్షల రూపాయలు వెచ్చించి పెట్టుబడులు పెట్టి పంటలు సాగు చేసాం వరుణ దేవుడు ఇలా అన్యాయం చేస్తాడని అనుకోలేదని ఏ కరువు పెడుతున్నారు మరి కొంతమంది రైతులు 50 ఎకరాల నుండి 100 ఎకరాల వరకు పొలాలు ఎకరం 2000 నుండి 3000 దాకా గుత్తకు తీసుకుని పెట్టుబడులకు లక్షలు ఖర్చు చేసి పంటలు సాగు చేశారు అయినా పంటలు దిగుబడులు వచ్చే అవకాశం లేదని పెట్టుబడులు సైతం వచ్చే పరిస్థితి లేదని లబోదిబోమంటున్నారు కనీసం పశుగ్రాసమైన వస్తుందో రాదో అని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు మండల వ్యవసాయ అధికారులు మాత్రం రైతులకు అందుబాటులో ఉండడం లేదని ఆరోపిస్తున్నారు పంటలు నష్టపోతున్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ఆశతో ఎదురుచూస్తున్నారు.

## స్టోర్ డీలర్ల సంఘం అధ్యక్షుడిగా రాజులి

- ఉపాధ్యక్షుడిగా లింగారెడ్డి ఎన్నిక..
పూలమాలలు, శాలువాలతో ఘన సత్కారం



**డి. హీరేహాళ్, అక్టోబర్ 13 మనం న్యూస్:**
స్టోర్ డీలర్ల సంఘం నూతన అధ్యక్షుడిగా రాజు, ఉపాధ్యక్షుడిగా లింగారెడ్డి ఎన్నికయ్యారు. డీలర్ల సమక్షంలో నిర్వహించిన సమావేశంలో వారిని ఎన్నుకున్నారు. అనంతరం నూతన అధ్యక్షుడు రాజు, ఉపాధ్యక్షుడు లింగారెడ్డిని పూలమాలలు వేసి, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. డీలర్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి నూతన నాయకత్వం కృషి చేయాలని కోరారు. డీలర్లకు న్యాయం జరిగేలా వారి సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చొరవ చూపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాగలాపురం శ్రీనివాసులు, సురేష్, బసవరాజు, దేవా, రెవెన్యూ సిబ్బంది, స్టోర్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డుపై మురుగునీరు.. పట్టించుకునే వారేరీ?

- రోడ్డుపైనే డ్రైనేజీ ప్రవాహం..
- దుర్వాసనతో ప్రజల అవస్థలు



**గోరంట్ల, అక్టోబర్ 13, మనం న్యూస్:** ప్రజలు నిత్యం రాకపోకలు సాగించే రహదారిపై మురుగునీరు పారుతుంటే.. పట్టించుకోవాల్సిన అధికారులు ఏం చేస్తున్నారన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. పట్టణంలో పారిశుద్ధ్య నిర్వహణ ఎంత అధ్వానంగా ఉందో చెప్పడానికి ఈ దృశ్యమే నిదర్శనంగా నిలుస్తోంది. డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా పనిచేయక మురుగునీరు రోడ్డుపైకి చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సమస్య కళ్లెదుటే కనిపిస్తున్నా పరిష్కారానికి చర్యలు కనిపించకపోవడంపై స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. గోరంట్ల పట్టణంలోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు రోడ్డులో డ్రైనేజీ పొంగిపొర్లి మురుగునీరు రహదారిపై ప్రవహిస్తోంది. దీంతో ఆ మార్గంలో వెళ్లే పాదచారులు, ద్విచక్ర వాహనదారులు, ఇతర వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. రహదారిపై మురుగునీరు ప్రవహిస్తుండటంతో దాన్ని తప్పించుకుంటూ రాకపోకలు సాగించాల్సిన పరిస్థితి నెలకొంది. మరోవైపు మురుగునీటి నుంచి వెలువడుతున్న దుర్వాసనతో పరిసర ప్రాంతాల ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ప్రజలు నిత్యం వినియోగించే రహదారిపైనే ఈ పరిస్థితి నెలకొనడం పట్టణ పారిశుద్ధ్య నిర్వహణ తీరుపై విమర్శలకు తావిస్తోంది. డ్రైనేజీ సమస్య తలెత్తినప్పుడు తాత్కాలిక చర్యలతో సరిపెట్టకుండా, మురుగునీరు రోడ్డుపైకి ఎందుకు వస్తోందో గుర్తించి శాశ్వత పరిష్కారం చూపాల్సిన అవసరం ఉంది. డ్రైనేజీలో పూడిక పేరుకుపోయిందా? నీటి ప్రవాహానికి అడ్డంకులు ఏర్పడ్డాయా? అనే అంశాలను పరిశీలించి తగిన చర్యలు చేపట్టాల్సి ఉంది. సమస్య పరిష్కారం కాకపోతే ప్రజలు మరికొంతకాలం ఇదే ఇబ్బందులను భరించాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. పారిశుద్ధ్య నిర్వహణ అంటే కేవలం పరిసరాలను శుభ్రం చేయడమే కాదు.. ప్రజలు నడిచే రహదారులను కూడా మురుగునీటి నుంచి కాపాడటం. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి డ్రైనేజీ సమస్యను తక్షణమే పరిష్కరించి, మురుగునీరు రోడ్డుపై ప్రవహించకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న ఈ సమస్యపై అధికారులు ఎప్పుడు స్పందిస్తారో వేచి చూడాల్సిందే.

## యువతకు కొత్త వారికే కౌన్సిలర్లుగా ఛాన్స్ ?

**గుంతకల్లు, అక్టోబర్ 12 మనం న్యూస్ :** మున్సిపల్ ఎన్నికల్లో కౌన్సిలర్ అభ్యర్థులుగా వార్డుల ఈసారి రిజర్వేషన్లు పరంగా టిడిపి వైఎస్ఆర్సిపి పార్టీలు యువతకు కొత్త వారికే ఛాన్స్ ఇస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ఇక్కడ ఒక్కటి మాత్రం గమనించాలి ఆయా పార్టీల్లో వారు పార్టీ సభ్యత్వం తీసుకుని కొనసాగుతూ ఉండాలి అన్న నిబంధన కూడా ఉంటుందని సమాచారం. ఈ మేరకు రెండు పార్టీలు ఇప్పటికే రిజర్వేషన్ ప్రకారం అభ్యర్థుల ఎంపిక ప్రక్రియను మొదలుపెట్టాయి. గతంలో కన్నా ఇప్పుడు వార్డులు పెరిగి 48 దాకా వచ్చాయి. మెజార్టీ రిజర్వేషన్లు మహిళలకు రావడంతో వార్డులలో సందడి నెలకొంటా ఉంది. ముఖ్యంగా విద్యావంతులు మంచివారు అన్న పేరున్న వారిని ఎంపిక చేసేందుకు ఇరు పార్టీలు కసరత్తు మొదలుపెట్టాయి.

## ఎన్నికల్లో అరాచకాలకు పాల్పడితే కఠిన చర్యలు

- మదేనహళ్లి గ్రామసభలో ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి హెచ్చరిక

**డి. హీరేహాళ్, అక్టోబర్ 13 మనం న్యూస్:** స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో డి. హీరేహాళ్ మండలం మదేనహళ్లి గ్రామంలో ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని, ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన సూచించారు. ఎన్నికల సమయంలో గ్రామాల్లో అల్లర్లు సృష్టించినా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించినా, ప్రజలకు ఇబ్బందులు కలిగించే చర్యలకు పాల్పడినా ఉపేక్షించేది లేదని ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి హెచ్చరించారు. ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా గ్రామస్తులు సహకరించాలని, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ ప్రజాస్వామ్య ప్రక్రియను విజయవంతం చేయాలని ఆయన కోరారు.



# తెల్లవారుజామునే కళకళలాడుతున్న ఎంజీఎం గ్రౌండ్

- ఆరోగ్యానికి వేదికగా.. ఆహ్లాదానికి చిరునామాగా మైదానం
- వాకింగ్, వ్యాయామం, క్రీడలతో సందడి

**హిందూపురం (మనం న్యూస్) అక్టోబర్ 13.:** తెల్లవారుజామునే హిందూపురంలోని ఎంజీఎం గ్రౌండ్ ప్రజల సందడితో కళకళలాడుతోంది. ప్రతిరోజూ ఉదయం 6 గంటల నుంచే చిన్నారుల నుంచి వృద్ధుల వరకు వివిధ వయసుల వారు మైదానానికి చేరుకుని వాకింగ్, వ్యాయామం, క్రీడల్లో పాల్గొంటున్నారు. మహిళలు, పురుషులు సైతం పెద్ద సంఖ్యలో తరలివస్తుండటంతో ఉదయం వేళ మైదానం సందడిగా మారుతోంది. ఉదయపు చల్లని వాతావరణంలో కొందరు ఆరోగ్య పరిరక్షణ కోసం వాకింగ్, వ్యాయామానికి ప్రాధాన్యం ఇస్తుండగా, మరికొందరు స్నేహితులతో కలిసి వివిధ రకాల ఆటలు ఆడుతూ ఉత్సాహంగా గడుపుతున్నారు. చిన్నారుల ఆటపాటలు, యువత క్రీడా సందడి, పెద్దల వాకింగ్‌తో మైదానంలో ఆహ్లాదకరమైన వాతావరణం కనిపిస్తోంది. రోజువారీ ఒత్తిళ్ల నుంచి కొంత ఉపశమనం పొందడంతో పాటు శారీరక, మానసిక ఉల్లాసం కోసం ప్రజలు ఎంజీఎం గ్రౌండ్‌ను ఎంచుకుంటున్నారు. స్నేహితులతో ముచ్చటిస్తూ, వ్యాయామం చేస్తూ ఆరోగ్యకరమైన జీవనశైలికి ప్రాధాన్యం ఇస్తున్నారు. ఆరోగ్యంపై ప్రజల్లో పెరుగుతున్న అవగాహనకు ఉదయం వేళ ఎంజీఎం గ్రౌండ్‌లో కనిపిస్తున్న సందడే నిదర్శనంగా నిలుస్తోంది. అన్ని వయసుల వారిని ఒకే వేదికపైకి తీసుకొస్తూ ఆరోగ్యంతో పాటు ఆహ్లాదాన్ని పంచుతున్న ఎంజీఎం గ్రౌండ్ హిందూపురం ప్రజల దైనందిన జీవితంలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంటోంది.



# చౌడేశ్వరి అమ్మవారు రాజ రాజేశ్వరి దేవి అలంకారంలో భక్తులకు దర్శనం

**- దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు. ఘనంగా నిర్వహించిన ఆలయ ధర్మకర్త పురుషోత్తం రెడ్డి**




**అమడగూరు అక్టోబరు 13 మనం న్యూస్ :** మండల కేంద్రంలోని చౌడేశ్వరి అమ్మవారు రాజ రాజేశ్వరి దేవి అలంకారంలో భక్తులకు దర్శనం బాగ్యం ఇచ్చేలా చేసుకున్నారు. మండల కేంద్ర.లోని చౌడేశ్వరి ఆలయాలలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలు ఘనంగా నిర్వహించారు. అమ్మవారు రాజారా జేశ్వరి దేవి.అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో విశేష పూజలు, శాస్త్రోక్తంగా అభిషేకాలు నిర్వహించారు. అమ్మవారిని వివిధ రకాల పూలమాలలతో శోభయ మానంగా అలంకరించారు.అర్చకులు ఆధ్వర్యంలో విశేష పూజలు చేపట్టారు.ఈ నేపథ్యంలో ప్రతి ఒక్కరి జీవితంలో కొత్త వెలుగులు నిండాలని, దేవి నవరాత్రులు భక్తి, శక్తి, ఆధ్యాత్మికతకు ప్రతీకగా నిలవాలని భక్తులు అమ్మవారిని శరణు వేడుకున్నారు. తచౌడేశ్వరి అమ్మవారు ఆశీస్సులు గ్రామ ప్రజలందరిపైన ఉండాలని, ప్రతి ఒక్కరి ఇంటిలో సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు వెల్లివిరియాలని భక్తులు ఆకాంక్షించారు.యువకులు బారీ ఎత్తున బాణసంచా పేల్చి సందడి చేశారు. అనంతరం భక్తులు రాత్రి సమయంలో భజన కార్యక్రమం చేపట్టారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి జన్మదిన వేడుకలు

**ధర్మవరం అక్టోబర్ 13 మనం న్యూస్:** జనహృదయ నేత, మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి జన్మదిన వేడుకలను యువనాయకుడు కేతిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ కౌన్సిలర్లు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, ఉప సర్పంచులు, పార్టీ అనుబంధ విభాగాల ప్రతినిధులు, నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ కుటుంబ సభ్యులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# అన్నపూర్ణ దేవి అవతారంలో అమ్మవారు



**అనంతపురం, అక్టోబర్ 13 మనంన్యూస్ :** దసరా శరన్నవరాత్రుల్లో భాగంగా నగరంలోని గుత్తి రోడ్డులో వెలసిన చౌడేశ్వరి దేవి అమ్మవారును మడవ రోజైన గురువారం అన్నపూర్ణ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉద యం నుంచి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేశారు. తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

# బొమ్మనహాళ్‌లో ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ

**- రూ.3.40 లక్షల జరిమానాలు.. రూ.11.81 లక్షల సరిదిద్దుబాటు**



**బొమ్మనహాళ్, అక్టోబరు 13 మనంన్యూస్:** ఉపాధి హామీ పథకం కింద బొమ్మనహాళ్ మండలంలో చేపట్టిన పనులకు సంబంధించిన ఖర్చులు, వేతనాలు, సామగ్రి కొనుగోళ్లపై సామాజిక తనిఖీ నిర్వహించారు. 2025 ఏప్రిల్ 1 నుంచి 2026 జూన్ 30 వరకు ఉన్న రికార్డులను పరిశీలించారు. 2026 సెప్టెంబరు 15 నుంచి అక్టోబరు 10 వరకు తనిఖీ ప్రక్రియ కొనసాగగా, అక్టోబరు 13న ప్రజావిచారణ నిర్వహించారు.మండలంలోని 19 గ్రామ పంచాయతీల పరిధిలో ఆరు విభాగాలకు సంబంధించి మొత్తం 1,711 పనులు చేపట్టినట్లు నివేదికలో పేర్కొన్నారు. వీటికి రూ.19,07,40,282 ఖర్చు చేసినట్లు వెల్లడించారు. ఇందులో వేతనాల కింద రూ.13,20,41,858, సామగ్రి కోసం రూ.5,86,98,424 వ్యయం చేసినట్లు వివరించారు.19వ విడత సామాజిక తనిఖీ వివరాల ప్రకారం మండలవ్యాప్తంగా రూ.2,38,155 వసూలు, రూ.68,000 జరిమానాలు విధించినట్లు పట్టికలో ఉంది. రూ.1,56,402 తిరిగి వసూలు చేయగా, రూ.11,81,837 సరిదిద్దుబాటుకు నమోదు చేశారు. అలాగే రూ.34,02,955 మొత్తాన్ని తొలగింపు విభాగంలో చూపించారు. ఈ మొత్తాలపై సంబంధిత అధికారులు స్పష్టత ఇవ్వాల్సి ఉంది.ఈ కార్యక్రమంలో విచారణాధికారిగా సలీంభాష, అదనపు విచారణాధికారిగా షకీలాబేగం, జిల్లా విజిలెన్స్ అధికారిగా సాయి మనోహర్, సామాజిక తనిఖీ బృందం ప్రతినిధిగా నీలకంఠ పాల్గొన్నారు.

# సీపీఐ రాష్ట్ర నేతను పరామర్శించిన గుజ్జల లక్ష్మణ్

**అనంతపురం, అక్టోబర్ 13 మనం న్యూస్ :** భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జల ఈశ్వరయ్య అనారోగ్యం దృష్ట్యా భారత న్యాయవాదుల సంఘం రాష్ట్ర కార్యదర్శి రాగుల రాముడు, మాజీ ఫుడ్ సేఫ్టీ సలహా కమిటీ సభ్యులు, వైసీపీ నాయకులు గుజ్జల లక్ష్మణ్ కుమా ర్ లు మంగళవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. గుజ్జల ఈశ్వరయ్య ఎప్పుడూ ప్రజల సంక్షేమం కోసం నిరంతరం శ్రమించారని, అలాంటి వ్యక్తి ఆరోగ్యంగా ఉండాలని దేవున్ని ప్రార్థించారు.



# యువతకు అగ్నిప్రమాదాలపై అవగాహన కలిగి ఉండాలి

**- మై భారత్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ విపత్తుముప్పు తగ్గింపు దినోత్సవం నిర్వహణ**




**అనంతపురం, అక్టోబర్ 13 మనం న్యూస్ :** యువత విపత్తు నిర్వహణపై అవగాహన కలిగి ఉండటంతో పాటు, విపత్తులు సంభవించినప్పుడు సమయస్ఫూర్తితో వ్యవహరించి ప్రాణ, ఆస్తి నష్టాలను తగ్గించేందుకు ముందుండాలని వక్తలు పిలుపునిచ్చారు. భారత ప్రభుత్వం, యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖకు చెందిన మేరా యువ భారత్ -అనంతపురం ఆధ్వర్యంలో, జాతీయ సేవా పథకం జేఎన్‌టీయూఏ, అనంతపురం ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ, జిల్లా అగ్నిమాపక శాఖ, ప్రగతి పదం యూత్ అసోసియేషన్, పీవీకేకే ఇంజినీరింగ్ కళాశాల సమన్వయంతో పీవీకేకే ఇంజినీరింగ్ కళాశాలలో అంతర్జాతీయ విపత్తు ముప్పు తగ్గింపు దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జేఎన్‌టీయూఏ ఎనఎసఎస్ కోఆర్డినేటర్ డా. జి.మమత, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి వివిఎస్. శ్రీనివాస రెడ్డి, మై భారత్ ప్రతినిధి బిసాతి భరత్, అసిస్టెంట్ ఫైర్ ఆఫీసర్ కె.పి. లింగమయ్య, కళాశాల ప్రిన్సిపాల్ బి. రమేష్ బాబు, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ కార్యదర్శి జి.సేతురామ్, రాష్ట్రపతి అవార్డు గ్రహీత బి.జీవన్ కుమార్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. పి.దీప్తి హెచడిడి లక్ష్మీనరసప్ప, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. భూకంపాలు, వరదలు, అగ్నిప్రమాదాలు వంటి విపత్తుల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రథమ చికిత్స, సహాయక చర్యలు, ప్రజల రక్షణకు సంబంధించిన అంశాలపై యువతకు అవగాహన ఉండాలని పేర్కొన్నారు. విపత్తులను ఎదుర్కోవడంలో ముందస్తు సన్నద్ధత, సమన్వయం, సమయస్ఫూర్తి కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా జిల్లా అగ్నిమాపక శాఖ సిబ్బంది యువతకు మాక్ డ్రిల్ నిర్వహించి, అగ్నిప్రమాదాల సమయంలో అనుసరించాల్సిన రక్షణ చర్యలు, ప్రమాదాల నివారణ పద్ధతులను ప్రదర్శించారు. ఈ ప్రదర్శన యువతకు విపత్తు నిర్వహణపై ఆచరణాత్మక అవగాహన కల్పించింది. అనంతరం విద్యార్థులు, యువతలో సృజనాత్మకతతో పాటు విపత్తులపై అవగాహన పెంపొందించేందుకు పెయింటింగ్ పోటీలు నిర్వహించారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులతో పాటు కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమం ద్వారా యువతలో విపత్తు నిర్వహణ, ప్రమాదాల నివారణ, అత్యవసర పరిస్థితుల్లో బాధ్యతాయుతంగా వ్యవహరించడం వంటి అంశాలపై అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా నిర్వాహకులు తెలిపారు.



# సొంత భవనం ఉన్నా.. పాముల మధ్య విధులా?... ప్రాణభయంతో ఉద్యోగులు

**- కొత్తచెరువులో సొంత భవనం ఉన్నా సమగ్ర శిక్షా కార్యాలయం మార్పునకు నోచుకోని వైనం**




**కొత్తచెరువు అక్టోబర్ 13 మనం న్యూస్:** కార్యాలయానికి వచ్చేది విధులు నిర్వహించడానికా.. లేక ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని గడపడానికా? ప్రభుత్వ కార్యాలయంలో ఉద్యోగులు ప్రశాంతంగా పనిచేయాల్సిన చోట పాముల సంచారం వారిని భయాందోళనలకు గురిచేస్తోంది. ఎప్పుడు ఏ మూల నుంచి విషసర్పం బయటకు వస్తుందో తెలియని పరిస్థితి.. విధుల్లో నిమగ్నమైన సిబ్బందిని ఒక్కసారిగా ఉలిక్కిపడేలా చేస్తోంది. కొత్తచెరువులో విద్యాశాఖకు సొంత భవనం అందుబాటులో ఉన్నప్పటికీ, సమగ్ర శిక్షా కార్యాలయం ఇంకా పాముల ముప్పు మధ్య కొనసాగుతుండటంపై సిబ్బంది తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కార్యాలయంలోని ఓ మూలన, ప్రాంగణంలో పాములు బహిరంగంగా సంచరిస్తుండటంతో సిబ్బంది భయాందోళనలకు గురవుతున్నారు. విధులు నిర్వహిస్తున్న సమయంలో ఒక్కసారిగా పాము బయటకు రావడంతో ప్రాణభయంతో కార్యాలయం నుంచి బయటకు పరుగులు తీసిన ఘటనలు చోటుచేసుకుంటున్నాయని సిబ్బంది చెబుతున్నారు. కార్యాలయం పరిసరాల్లో తరచూ పాములు కనిపిస్తుండటంతో ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనన్న ఆందోళనతో విధులు నిర్వహించాల్సి వస్తోందని వాపోతున్నారు. విద్యాశాఖకు కొత్తచెరువులోనే సొంత భవనం ఉన్నప్పటికీ సమగ్ర శిక్షా కార్యాలయాన్ని అక్కడికి ఎందుకు తరలించడం లేదన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. సొంత భవనం అందుబాటులో ఉన్నప్పుడు ఉద్యోగులను ప్రమాదకర పరిస్థితుల్లో పనిచేయించాల్సిన అవసరం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. కార్యాలయం మార్పుపై అధికారులు ఎందుకు దృష్టి సారించడం లేదన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. సిబ్బంది భద్రతకు భరోసా కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉంది. పాము కాటుకు గురైన తర్వాత స్పందించడం కంటే, ప్రమాదం జరగకముందే నివారణ చర్యలు చేపట్టడం అత్యవసరం. తాత్కాలికంగా పాముల నివారణ చర్యలు చేపట్టడంతో పాటు, అందుబాటులో ఉన్న నూతన భవనంలోకి సమగ్ర శిక్షా కార్యాలయాన్ని తక్షణమే తరలించాలని సిబ్బంది కోరుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి కార్యాలయ మార్పుపై నిర్ణయం తీసుకోవాలని, ఉద్యోగులు నిర్భయంగా విధులు నిర్వహించేలా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.సిబ్బంది ప్రాణభద్రతకు ముప్పు వాటిల్లకముందే అధికారులు స్పందిస్తారా? లేక ఏదైనా ప్రమాదం జరిగే వరకు వేచి చూస్తారా? అన్న ప్రశ్నలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి.

# కారు ఢీకొని యువకుడికి తీవ్ర గాయాలు

**రాయదుర్గం, అక్టోబరు 13 మనం న్యూస్:** నియోజకవర్గం లోని గుమ్మగట్ట మండలం అడిగుప్ప సమీపంలోని కే.పీ. దొడ్డి రహదారిపై మంగళవారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో 75 వీరాపురం గ్రామానికి చెందిన మారుతి (23) అనే యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి.వివరాల ప్రకారం.. అడిగుప్ప సమీపంలో వెళ్తున్న మారుతిని కారు ఢీకొట్టింది. ఈ ఘటనలో అతడి కాళ్లకు తీవ్ర గాయాలయ్యాయి. గాయాల తీవ్రతతో కాలి ఎముక బయటకు కనిపించే పరిస్థితి ఏర్పడినట్లు సమాచారం.ప్రమాదం జరిగిన వెంటనే బాధితుడిని చికిత్స నిమిత్తం రాయదుర్గం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అందించిన వైద్యులు, గాయాలు తీవ్రంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి పంపించారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# సీనియర్ నాయకులు డాక్టర్ దేవరాజు మృతి ఎంతో బాధాకరం

**- నివాళులు అర్పించిన మాజీ మంత్రి సిడబ్ల్యుసి సభ్యులు డాక్టర్ రఘువీరారెడ్డి మాజీ ఎమ్మెల్యేలు**



**మడకశిర, అక్టోబర్ 13,మనంన్యూస్:** అగళి మండలం సీనియర్ నాయకుడు డాక్టర్ దేవరాజు అకాల మరణం ఎంతో బాధాకరమని మాజీ మంత్రి, కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ రఘువీరా రెడ్డి తెలిపారు. డాక్టర్ దేవరాజు అనారోగ్యంతో బెంగళూరు ఓ అస్పత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మరణించడంతో మృతుని భౌతికాయంను కుటుంబ సభ్యులు తమ స్వగ్రామం అగళికి తీసుకుని రావడంతో సమాచారం అందుకున్న మాజీ మంత్రి తో పాటు స్థానిక మాజీ ఎమ్మెల్యేలు వైటి ప్రభాకర్ రెడ్డి,కరికెర సుధాకర్,కుంచిటిగర సంఘం అధ్యక్షుడు, రొళ్ల మాజీ జడ్పీటీసీ బి. అనంతరాజు తదితరులు మృతుని నివాసం చేరుకుని మృతదేహంనకు వారు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మృతులు పవిత్రమైన ఆత్మకు శాంతి చేకూరాలని వారు దేవుడిని ప్రార్థించారు. కుటుంబ సభ్యులను వారు పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.



## దసరా వేళ కార్మికులకు వస్త్ర కానుక

**- పారిశుద్ధ్య కార్మికులు, డప్పు కళాకారులకు నూతన దుస్తుల పంపిణీ**

**డి. హీరేహాళ్, అక్టోబర్ 13మనం న్యూస్:** దసరా పండుగ సందర్భంగా ఓబులాపురం గ్రామంలో పారిశుద్ధ్య కార్మికులు, డప్పు కళాకారులకు నూతన దుస్తులను పంపిణీ చేశారు. గ్రామ కమిటీ టీడీపీ అధ్యక్షుడు తాయప్ప ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. గ్రామ పరిశుభ్రతకు సేవలందించే పారిశుద్ధ్య కార్మికులు, సంప్రదాయ కళలను కాపాడుతూ ప్రజల్లో ఉత్సాహాన్ని నింపే డప్పు కళాకారులకు పండుగ సందర్భంగా దుస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బి. బసవ, ఎర్రిస్వామి పాల్గొన్నారు.

## కనకదుర్గమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు



**భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు**

**ధర్మవరం: మనం న్యూస్ :**కనకదుర్గమ్మ ఆలయంలో మంగళవారం అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేసి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి బారులు తీరి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

# ధర్మవరం మున్సిపల్ ఎన్నికలపై ఆసక్తి రేపుతున్న రిజర్వేషన్లు..!

**- 48 వార్డుల్లో బీసీలకు 21, ఎస్సీలకు 17 స్థానాలు**
**-మహిళలకు ప్రత్యేకంగా 13 జనరల్ వార్డులు..**
**అభ్యర్థుల్లో మొదలైన రాజకీయ సందడి..**
**- చైర్ పర్సన్ స్థానం ఆన్ రిజర్వేషన్...**




**ధర్మవరం అక్టోబర్ 13 మనం న్యూస్:** ధర్మవరం మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో వార్డుల వారీగా రిజర్వేషన్ల వివరాలు రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. మొత్తం 48 వార్డులున్న మున్సిపాలిటీలో సామాజిక వర్గాల వారీగా స్థానాల కేటాయింపుతో ఆశావహులు తమ రాజకీయ భవిష్యత్తుపై లెక్కలు వేసుకుంటున్నారు. అందుబాటులో ఉన్న వివరాల ప్రకారం బీసీలకు అత్యధికంగా 21 వార్డులు, ఎస్సీలకు 17 వార్డులు కేటాయించగా, ఎస్టీలకు ఒక వార్డు కేటాయించారు. మహిళలకు కూడా ప్రత్యేక ప్రాధాన్యం లభించింది.

**-బీసీలకు అత్యధిక స్థానాలు**

మున్సిపాలిటీలో బీసీ వర్గానికి మొత్తం 21 వార్డులు కేటాయించినట్లు వివరాలు పేర్కొంటున్నాయి. వీటిలో బీసీ మహిళలకు 10 వార్డులు (8, 14, 21, 32, 34, 36, 42, 46, 47, 48), బీసీ జనరల్ అభ్యర్థులకు 11 వార్డులు (2, 3, 4, 5, 7, 9, 10, 23, 38, 43, 44) కేటాయించినట్లు తెలిపారు. దీంతో ఆయా వార్డుల్లో పోటీ చేయాలనుకునే ఆశావహుల మధ్య ఆసక్తి నెలకొంది.

**- ఎస్సీలకు 17 వార్డులు**

ఎస్సీ వర్గానికి మొత్తం 17 వార్డులు కేటాయించినట్లు సమాచారం. వీటిలో 22వ వార్డు ఎస్సీ మహిళకు రిజర్వు కాగా, మిగిలిన 16 వార్డులు ఎస్సీ జనరల్ కేటగిరీకి కేటాయించినట్లు వివరాలు వెల్లడిస్తున్నాయి.

**-ఎస్టీలకు ఒక వార్డు**

ఎస్టీ వర్గానికి 6వ వార్డు కేటాయించినట్లు పేర్కొన్నారు. ఈ వార్డు ఎస్టీ జనరల్ కేటగిరీలో ఉండగా, ఎస్టీ మహిళలకు ప్రత్యేకంగా వార్డు కేటాయించలేదని వివరాల్లో పేర్కొన్నారు.

**- జనరల్ మహిళలకు 13 వార్డులు**

మహిళలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించే దిశగా జనరల్ మహిళలకు 13 వార్డులు కేటాయించినట్లు సమాచారం. వీటిలో 1, 15, 16, 19, 20, 24, 25, 26, 30, 31, 33, 41, 45 వార్డులు ఉన్నాయి. ఈ వార్డుల నుంచి పోటీ చేయాలని భావిస్తున్న మహిళా ఆశావహులు తమ ప్రయత్నాలను ముమ్మరం చేసే అవకాశం ఉంది.

**-జనరల్ స్థానాలపై ఆశావహుల దృష్టి**

ఎలాంటి సామాజిక వర్గ రిజర్వేషన్ లేని జనరల్ స్థానాలుగా 11 వార్డులను పేర్కొన్నారు. వీటిలో 11, 12, 13, 18, 27, 28, 29, 35, 37, 39, 40 వార్డులు ఉన్నాయి. ఈ స్థానాల్లో పోటీ చేయాలనుకునే వివిధ పార్టీల నేతలు తమ రాజకీయ వ్యూహాలకు పదును పెట్టే అవకాశం ఉంది.మొత్తంగా ధర్మవరం మున్సిపాలిటీ రిజర్వేషన్లు రానున్న ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపిక, రాజకీయ సమీకరణాలపై ప్రభావం చూపనున్నాయి.

# ఎస్సీ కార్పొరేషన్ ఇంచార్జ్ గోపీనాథ్ చేతుల మీదుగా డబ్బులు పంపిణీ

**అమడగూరు.అక్టోబర్ 13 మనం న్యూస్ :** మండల పరిధిలో పూలుకుంటపల్లి ఎస్సీ కాలనీలో కాలనీ కుటుంబ సభ్యులు డప్పు కళాకారులు.తిరుపతికి బయలుదేరి వెళ్లడం జరిగింది అక్కడ పుట్టపర్తి ఎస్సీ కార్పొరేషన్ డాక్టర్ గోపినాథ్ మాట్లాడుతూ మాదిగల ఐక్యతను అభ్యున్నతను గౌరవాన్ని పెంపొందించడంలో మాదిగల కోసం మన కుటుంబ సభ్యులకు నా వంతు సహాయం సహకారాలు అందించి కూటమి ప్రభుత్వంలో ఏవైతే మనకు అందాల్సినఫలాలు అందలేదు ఆ ఫలాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పథకాలలో ఉన్న నిధులను పెద్దలతో మాట్లాడి వారికి ఉన్నతమైన గౌరవ పదవిలో ఉన్న వ్యక్తులతో మాట్లాడి మన పిల్లల చదువుల కోసం కానీ విద్య ఉద్యోగాల కోసం గానీ ఆరోగ్యం విషయంలో కానీ ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి మనకు ఇస్తున్న సూపర్ ఫిక్స్ పథకాలు ఏవైతే పథకాలలో నిధులుఅర్హులైన మన మాదిగ సోదరులందరికీ మాదిగ కుటుంబ సభ్యులందరికీ వచ్చే విధంగా అక్కలకు అన్నలకు తమ్ముళ్లకు ప్రతి ఒక్క కుటుంబ మాదిగ జాతి బిడ్డలకు న్యాయం జరిగేలా పోరాడుదామని బాధితులకు న్యాయం చేసి మాదిగ బిడ్డల కోసం అహర్నిశలు కష్టపడదామని మాదిగలు రాజకీయంగా ఎదగాలని ఏదైనా సమస్య వస్తే మన మాదిగ జాతి బిడ్డలైన మేధావులు లీడర్లు ఏకమై మాదిగ జాతి కుటుంబ సభ్యులను కాపాడాలనిప్రభుత్వం లో ఉన్న ఎమ్మెల్యేలు కానీ ఎంపీలు కానీ మంత్రులు గాని వారి దగ్గరికి మన సమస్యలు తీసుకెళ్లి పరిష్కార మార్గం అయ్యేటట్టు చూడాలని మన మాదిగ జాతి బిడ్డలతో పెద్దలు నాతోటి కలుపుకొని మన జాతికి న్యాయం చేసే విధంగా పోరాడుతానని తెలియజేశారుఅందులో భాగంగా మన మాదిగ జాతి బిడ్డలలో మొదలైనది సంగీతం సాహిత్యంఅనే గల వాయిద్యం పుట్టినది మన మాదిగ జాతి ఇంటిలోనేనని ఎంతో ఉన్నతమైన కళాకారుల సంగీత విద్వాంసులు తయారయినారని వారి కోసం మన ఇంట్లోనే అలాంటి కలను సహోదరులతో పెద్దకు గోపీనాథ్. చేతులు మీదగా పూలకుంటపల్లి సభ్యులు 20 మందికి డప్పులు ఇవ్వడం చేయడం జరిగింది అక్కడ మెయిన్ ఉద్దేశం ఏంటంటే మన మాదిగ సభ్యులకు



మనలోని ప్రతిబిను బయటకు తీసేందుకు అక్కడ మనకు ఒక సభ పెట్టి ఆ సభలో మనకు మాదిగలకు డప్పు కళాకారులు గుర్తింపు ఒక ఐడి కార్డులు సర్టిఫికెట్స్ అండ్ డబ్బులు మనకు ఇవ్వడం జరిగింది మనకు రాజకీయపార్టీలతో పని లేకుండా మన తరపున మన మాదిగ సభ్యులకు న్యాయం జరిగితే చాలు అంతేగాని పార్టీలు అనుకోకుండా మన తరపున మన మాదిగులకు న్యాయం జరిగేటట్టు చూడాలి అనేది నా ఉద్దేశం మన మాదిగను సహోదరులు లీడర్లు నాయకులు ఏ రంగంలో ఉన్న మన మాదిగ జాతిని అణచివేతకు గురి కాకుండా వివక్షతకు గురికాకుండా ఆత్మవిమానంతో పైకి తీసుకొస్తారని హక్కుల కోసం పోరాడాలని నేను మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని సత్యసాయి జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఇంచార్జ్ గోపీనాథ్ మాట్లాడారు ఇందుకు మన మాదిగలను పూలుకుంటపల్లి మాదిగలే మన మాదిగలుగౌరవ మర్యాదలతో పెద్దలతో మెలగాలని తెలియజేశారు మన మాదిగ సభ్యుడు మండల మండల పరిధిలో పూలుకుంటపల్లి గ్రామపంచాయతీ లో పూలుకుంటపల్లి ఎస్సీ కాలనీ వాసి చావ లా అంజి వీరికి డబ్బులు ఇప్పించినందుకు నాకు చాలా సంతోషంగా ఉందని అంజి మాట్లాడారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్సీ కాలనీవాసులు.అంజనప్ప, చిన్న కుల్లాయప్ప, చవల చలపతి చవళ దొడ్డప్ప, చవల సల్లప్ప,చారుపల్లి చిన్న దొడ్డెప్ప, పన్నా దొడ్డప్ప, సీసీ దొడ్డప్ప, చవళ కిష్టప్ప, పనసల అంజి, యనమల పారేసు, చింతపల్లి అంజి, గుడిసి వేమన్న, వర్ల వేమన్న, యానాది బాబన్న, చాపల కుల్లాయప్ప,యానాది ఓబుళప్ప, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.